ప్రతి దినపత్రిక

# సూర్య

www.suryaa.com



## ఉమ్మడి వరంగల్

హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు

శుక్రవారం | 29 | నవంబర్ | 2024 | పేజీలు : 19


## గ్రంథాలయాల ద్వారా సేవ చేసే అవకాశం రావడం అదృష్టం



కొత్తగా ఏర్పడిన జనగామ జిల్లాలో జిల్లా గ్రంథాలయ భవనం లేదు

జిల్లా కేంద్రంలో విద్యార్థులకు, నిరుద్యోగులకు ఊయోగపడే విధంగా జిల్లా గ్రంథాలయాన్ని ఏర్పాటు చేయాలి

అందరికీ ఉపయోగపడే విధంగా ఆధునిక సాంకేతికత, మౌలిక వసతులతో జిల్లా గ్రంథాలయం ఏర్పాటు చేస్తాం

6 లో

# దీక్షా దివస్‌తో... గులాబీ జోష్ పెరిగేనా!



కొంత కాలంగా పార్టీ నాయకుల్లో స్తబ్దత

దీక్షా దివస్‌తో కేడర్‌లో ఉత్సాహం నింపేలా నేతల ఏర్పాట్లు

వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల నాటికి పట్టు సాధించేందుకు పార్టీ యంత్రాంగం నజర్

సూర్యబ్యూరో ఉమ్మడి వరంగల్ , నవంబర్ 28, దీక్షా దివస్ తో గులాబీ కేడర్ లో జోష్ పెరిగేలా నేతలు ఏర్పాట్లు చేశారు. మాజీ సీఎం కేసీఆర్ 2009 నవంబర్ 29న అమరణ నిరాహార దీక్ష చేపట్టిన రోజును పురస్కరించుకొని ఉమ్మడి జిల్లా కేంద్రాల్లో గులాబి నేతలు దీక్షాదివస్ నిర్వహణకు ఏర్పాట్లు చేశారు. కొంత కాలంగా పార్టీ నాయకుల్లో స్తబ్దత ఉండి అంటీ ముట్టనట్లుగా ఉంటున్న కేడర్ దీక్షా దీవస్ తో ఉత్సాహం నింపేలా అధిష్టానం ఆదేశాల మేరకు ఏర్పాట్లు చేశారు. ఈ నేపథ్యంలో గులాబీ పార్టీ మళ్లీ ప్రజాక్షేత్రంలో సమస్యల పై పోరాటానికి శ్రేణులను సిద్ధం చేస్తుంది. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల నాటికి బలపడేందుకు గ్రామాల్లో మిగతా 2లో..



## ఏసీబీ కి చిక్కిన పంచాయతీ రాజ్ ఏఈ

హనుమకొండ హరిత హోటల్ లో ఘటన

2 లో



## మల్లంపల్లి మండలంగా ప్రకటిస్తూ జీవో విడుదల



ఫలించిన మంత్రి సీతక్క కృషి

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపిన సీతక్క

2లో..

కాకతీయ యూనివర్సిటీ అభివృద్ధికి

## ప్రభుత్వం కృషి

వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి

జ్యోతి రావ్ పూలేకు ఘనంగా నివాళులు

2 లో





## ఆర్‌టిసి అధికారులపై చర్యలు తీసుకోవాలి

ఆర్‌టిసి లో కొత్త నిబంధన ప్రవేశపెట్టిన ఆర్టీసీ డిఎం పద్మావతి

అయ్యప్ప స్వామీ నాగరాజుకు బ్రీత్ ఎన్ లైజర్ చేసిన కానిస్టేబుల్ హేమలత

మండిపడ్డ అయ్యప్ప స్వాములు

ఆర్టీసీ డిపో ను ముట్టడించిన అయ్యప్ప స్వాములు

డిపో మేనేజర్ క్షమాపణతో శాంతించిన అయ్యప్ప స్వాములు

6 లో



## రైతులకు అందే పేమెంట్ విషయంలో

# జాప్యం తగదు

### హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావిణ్య

హనుమకొండ ప్రతినిధి, నవంబర్ 28, మేజర్ న్యూస్ సూర్య: ధాన్యం విక్రయించిన రైతులకు వెంటనే ఆన్లైన్ చేసి పేమెంట్ త్వరగా వచ్చేలా చేయాలని అధికారులను జిల్లా కలెక్టర్ పి. ప్రావిణ్య ఆదేశించారు.గురువారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో ధాన్యం కొనుగోలుకు సంబంధించి పేమెంట్ చెల్లింపుల అంశం పై వివిధ శాఖల అధికారులతో సమావేశాన్ని నిర్వహించారు. జిల్లాలో ఇప్పటివరకు చేపట్టిన ధాన్యం కొనుగోలు, మిల్లులకు తరలింపు, ఆన్లైన్ చేయడం, రైతుల పేమెంట్ గురించి అధికారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రావిణ్య మాట్లాడుతూ ధాన్యం విక్రయించిన రైతులకు పేమెంట్ చెల్లింపుల్లో ఎలాంటి జాప్యం లేకుండా చూసుకోవాలన్నారు. అదేవిధంగా సన్నరకం ధాన్యానికి ప్రభుత్వం ప్రకటించిన బోనస్ డబ్బులు కూడా వెంటనే పేమెంట్ చేయాలన్నారు. ఈ సమావేశం లో జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, వ్యవసాయ, పౌర సరఫరాల శాఖ అధికారులు పాల్గొన్నారు.

## ఏసీబీ కి చిక్కిన పంచాయతీ రాజ్ ఏఈ

### హనుమకొండ హరిత హోటల్ లో ఘటన

హనుమకొండ, నవంబర్ 28, మేజర్ న్యూస్ సూర్య: వరంగల్ జిల్లా వర్ధన్నపేట పంచాయతీ రాజ్ ఏఈ గురువారం ఏసీబీకి చిక్కారు..వరంగల్ జిల్లా పరిషత్ కార్యాలయం లో పంచాయతీ రాజ్ అసిస్టెంట్ ఇంజనీర్ గా పని చేస్తున్న కార్తీక్ రూ. 5వేల లంచము తీసుకుంటూ పట్టుబడ్డాడు. వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండలం కడారి గూడెం గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ సతీష్ కాంట్రాక్టు బిల్లుల కోసం గత కొంత కాలంగా ఏఈ కార్తీక్ చుట్టు తిరుగుతున్నాడు. సకాలంలో బిల్లులు క్లియరెన్స్ చేయకుండా ఏఈ కార్తీక్ తిప్పుకుంటూ డబ్బులు డిమాండ్ చేశారు. దీంతో విసుగు చెందిన సదరు మాజీ సర్పంచ్ ఏసీబీ అధికారులను ఆశ్రయించగా జడ్పీ కార్యాలయానికి సమీపంలోని హనుమకొండ హరిత హోటల్ లో ఏఈ కార్తీక్ డబ్బులు తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు పట్టుకున్నారు. అనంతరం జెడ్పీ కార్యాలయంలోనూ ఏసీబీ అధికారులు తనిఖీ చేశారు.

## మల్లంపల్లి మండలంగా ప్రకటిస్తూ జీవో విడుదల

### ఫలించిన మంత్రి సీతక్క కృషి

### ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి

### ప్రత్యేక ధన్యవాదాలు తెలిపిన సీతక్క



ములుగు, సూర్య ప్రతినిధి నవంబర్ 28 (మేజర్ న్యూస్): ములుగు జిల్లాలో మల్లంపల్లి గ్రామాన్ని నూతన రెవెన్యూ మండలంగా గుర్తించాలని కోరుతూ గత కొన్ని సంవత్సరాలుగా వస్తున్న డిమాండ్ మంత్రి సీతక్క కృషి ఫలితంగా ఎట్టకేలకు నెరవేరింది. మల్లంపల్లి గ్రామాన్ని నూతన రెవెన్యూ మండలంగా ప్రకటిస్తూ గురువారం సాయంత్రం ప్రభుత్వం జీవో జీవో నెంబర్ 125 ను విడుదల చేసింది. టిపిసిసి అధ్యక్షుడు హోదాలో ఎన్నికల సమయంలో రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం మల్లంపల్లి ప్రజల ఆకాంక్షను నెరవేరుస్తూ రెవెన్యూ మండలంగా జీవో విడుదల చేయడం పట్ల పంచాయతీరాజ్, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కాగా మల్లంపల్లి గ్రామాన్ని రెవెన్యూ మండలంగా ప్రకటించడం పట్ల స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

# దీక్షా దివస్ తో ...

# గులాబీ జోష్ పెరిగేనా!

మొదటి పేజీ తరువాయి..

పట్టు సాధించేందుకు పార్టీ యంత్రాంగాన్ని సిద్ధం చేస్తున్నారు. ఈ మేరకు పార్టీలో ఉన్న కేడర్ అధికార పార్టీ కి వ్యతిరేకంగా పోరాటం చేసేందుకు నాయకుల్లో ఉత్సాహం నింపేందుకు దృష్టి సారించారు. గ్రామాల్లో ఇప్పటికే ఓటు బ్యాంక్ ఉందని, కాపాడుకునేం దుకు స్థానిక సంస్థల నాయకులను బలోపేతం చేసేందుకు సిద్ధమవుతోంది. అ యితే అసెంబ్లీ , పార్లమెంట్ ఎన్నికల ఫలితాల్లో కోలుకోలేని దెబ్బతిన్న బీఆర్ఎస్ పార్టీ కేడర్ కొంత కాలంగా గడ్డు పరిస్థితి ఎదుర్కొంటోంది.

ఉమ్మడి జిల్లా లో అసెంబ్లీ ఎన్నికల నుంచే అనేక మంది కీలక నేతలు పార్టీ మారారు. అనేక మంది స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు, మాజీలు అధికార పార్టీ గూటికి చేరారు. పార్టీలో మాజీ ప్రతినిధులు ఉన్నప్పటికీ ఎక్కువగా మంది ఇళ్ల కే పరిమితం అవుతున్నారు. పార్టీని మళ్లీ బలోపేతం చేయాలనే ఆదేశాలు అధిష్టానం నుంచి రావడంతో అందరూ క్రియ శీలకంగా మారుతున్నారు.

**ఉత్సాహం నింపేలా ...**

దీక్షా దివస్ తో శ్రేణులలో ఉత్సాహం నింపేలా గులాబి లీడర్లు ఏర్పాట్లు చేశారు. గత కొంత కాలంగా స్తబ్దుగా ఉన్న పార్టీ నాయకులు, కార్యకర్తల్లో తిరిగి జోష్ నింపేలా పలు కార్యక్రమాలు చేపట్టడానికి శ్రీకారం చుట్టనున్నారు. ఇప్పటికే ఆరు గ్యారంటీల తో పాటు పలు సందర్భాల్లో బీఆర్ఎస్ పార్టీ రోడ్ల పైకి వచ్చి నిరసనలు చేపట్టిన సందర్భాలు ఉన్నాయి. ఈ క్రమంలో మాజీ సీఎం కేసీఆర్ 2009 నవంబర్ 29 న అమరణ నిరాహార దీక్ష చేపట్టిన రోజును పురస్కరిం చుకొని అన్ని జిల్లా కేంద్రాల్లో దీక్షా దివస్ నిర్వహణ కు ఏర్పాట్లు చేస్తోంది. మరో వైపు కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టి ఏడాది కావస్తోంది. ఇచ్చిన హామీల అమలు , సంక్షేమ పథకాలు తదితర విజయాల పై ప్రజల్లో ప్రచారం చేస్తున్నారు. గ్రామాల్లో ప్రభుత్వ పరంగానే ప్రచారం నిర్వహిస్తున్నారు. ఇదే క్రమంలో ప్రధాన ప్రతి పక్ష పార్టీ హోదాలో గత ఏడాది లో జరిగిన సర్కార్ తీరుపై పోరాటం చేసేందుకు బీఆర్ఎస్ పార్టీ నాయకులు సిద్ధమయ్యారు.

# కాకతీయ యూనివర్సిటీ అభివృద్ధికి ప్రభుత్వం కృషి



### వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి

### జ్యోతి రావ్ పూలేకు ఘనంగా నివాళులు

హసన్పర్తి , నవంబర్ 28 , మేజర్ న్యూ సూర్య: కాకతీయ విశ్వవిద్యాలయం అభివృద్ధిపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. సమకాలీన భారతదేశంలో సామాజిక సంస్థల ద్వారా ప్రపంచీకరణ, అభివృద్ధి, సామాజిక పరివర్తన పై కాకతీయ యూనివర్సిటీ లో సామాజిక విభాగం ఆధ్వర్యంలో సెనెట్ హాల్ లో నిర్వహించిన సెమినార్ కి ముఖ్య అతిథులుగా వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సెమినార్ ఉద్దేశించి ఎమ్మెల్యే నాయిని మాట్లాడుతూ ఎంతో ఘన చరిత్ర కలిగిన కాకతీయ యూనివర్సిటీలోసెమినార్ లోపాల్గొనడం చాలా సంతోషంగా ఉందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాకతీయ యూనివర్సిటీ పట్ల ప్రత్యేక దృష్టి పెట్టారని అన్నారు. గతంలో కంటే అన్ని రంగాల్లో యూనివర్సిటీ అభివృద్ధికి ప్రజా ప్రభుత్వం దోహద పడుతుందన్నారు. సమాకాలిన ప్రపంచంలో మారుతున్న నవీన కాలానికి అనుగుణంగా పరివర్తన ఉండాలని కోరారు.మానవ సంబందాలు దూరం అవుతున్న తరుణంలో వారికీ పాలనాపరమైన బోధన, పరివర్తన పట్ల ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. పిన్న వయస్కులు, మధ్య వయస్కులు, వృద్ధుల జీవన శైలి ప్రమాణాలపట్ల ఎప్పటికప్పుడు అధ్యాయనాలు చేయాలని తెలిపారు. అంతకు ముందు కాకతీయ యూనివర్సిటీ ఆవరణలో మహాత్మా జ్యోతిబా పూలే వర్ధంతి సందర్భంగా పూలమాల వేసి నివాళులు అర్పించారు. కేయూ దూరవిద్య కేంద్రంలోని మహాత్మా జ్యోతిబా పూలే విగ్రహానికి బీసి సంఘాల నాయకులు, బీసీ కేయూ ఉద్యోగ సంఘాల నాయకులతో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. కార్యక్రమంలో కేయూ వీసీ ప్రొఫెసర్. కె.ప్రతాప్ రెడ్డి, ప్రొఫెసర్లు కూరపాటి వెంకట నారాయణ, ఘంటా చక్రపాణి, గణేష్, ఉమా మోహన్, హనుమంత్ రావు, మనోహర్, మల్లిఖార్జున రెడ్డి, రాములు,కాంగ్రెస్ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ తోట వెంకటేశ్వర్లు, కార్పొరేటర్ జక్కుల రవీందర్ యాదవ్, కాంగ్రెస్ నాయకులు ఎంపీ ఆనంద్, బోడ డిన్న, యూనివర్సిటీ విద్యార్థి నాయకులు తదితరులు పాల్గొన్నారు.



### క్విజ్, డ్రాయింగ్ పోటీల్లో ప్రతిభ కనబరిచిన

## అమీనాబాద్ మోడల్ స్కూల్ విద్యార్థులు



చెన్నారావుపేట నవంబర్ 28 (సూర్య మేజర్ న్యూస్): మండలంలోని అమీనాబాద్ మోడల్ స్కూల్ లో విద్యార్థులకు ఏర్పాటు చేసిన క్విజ్, డ్రాయింగ్ పోటీల్లో మొదటి బహుమతి, శ్రీజ, దివ్యశ్రీ, రెండో బహుమతి రక్షిత, శ్రీనిత్య, మూడవ బహుమతి సిరి చందన, వెన్నెలలు అత్యుత్తమ ప్రతిభను కనబరిచిన విద్యార్థులను పాఠశాల ప్రిన్సిపాల్ సిహెచ్. జ్యోతి అభినందించారు. విద్యార్థులు చదువుతో పాటు అన్ని రంగాలలో రాణించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా మహాత్మ జ్యోతిరావు పూలే వర్ధంతి వేడుకలు



టేకుమట్ల నవంబర్ 28 మేజర్ న్యూస్ సూర్య: టేకుమట్ల మండల కేంద్రంలో సామాజిక తత్వవేత్త, ఉద్యమకారుడు,సంఘసేవకుడు మహాత్మా జ్యోతిబాపూలే గారి 134వ వర్ధంతి వేడుకలు మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కోటగిరి సతీష్ గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.కోటగిరి సతీష్ గౌడ్ నాయకులతో కలిసి పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాలులు అర్పించారు.ఈ సందర్భంగా సతీష్ గౌడ్ మాట్లాడుతూ అంటరానితనం ,కులవ్యవస్థ నిర్మూలనతో పాటు మహిళోద్ధరణకు కృషి చేసిన గొప్ప నాయకుడు పూలే అని అన్నారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తరువాత ప్రగతి భవన్ పేరు మర్చి మహాత్మా జ్యోతిబా పూలే ప్రజా భవన్ గా నామకరణం చేసి పూలే గారి ఆశయాలను కొనసాగిస్తూ ప్రజారంజక పాలన అందిస్తున్న ప్రభుత్వం మన ప్రజా ప్రభుత్వం అని మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కోటగిరి సతీష్ గౌడ్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి వైనాల రవీందర్.జిల్లా నాయకులు కత్తి సంపత్ గౌడ్.మాజీ ఎంపీటీసీలు సంగీ రవి.పెరుమాౌడ్ల మొగిలి.మండల నాయకులు కోయల చిరంజీవి.ఎలాబొయిన రాజేందర్.వంగ నరేష్.కోరే చందు.మండల యూత్ అధ్యక్షుడు నూనేటి రమేష్ తో పాటు నాయకులు పాల్గొన్నారు.

## మీతో పాటు నేనూ... అంటూ విద్యార్థులతో కలిసి

# భోజనం చేసిన కలెక్టర్ రాహుల్ శర్మ

మల్హర్, నవంబర్ 28 మేజర్ న్యూస్ సూర్య: వసతి గృహాలు, పాఠశాలల్లో మధ్యా హ్నం భోజనంలో ఆహార నాణ్యత పరిశీలనకు విద్యార్థులతో ప్రతి శుక్రవారం మండల ప్రత్యేక అధికారులు, తహసీల్దార్లు, ఎంపీడీఓ లు ప్రతి శుక్రవారం విద్యార్థులతో సహపంక్తి భోజనం చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ సూచించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని (కేజీబీవీ) ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలో బియ్యం, నిత్యావసర వస్తువులను పరిశీలించారు. బియ్యం, నిత్యావసర సరుకుల నాణ్యతను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ... నాణ్యత పాటించాలని ఆదేశించారు. నాణ్యత లోపించిన వస్తువులను వాడరా దని సంబంధిత ఎస్ఓ (స్పెషల్ ఆఫీసర్)ను ఆదేశించారు. ఈ సందర్భంగా విద్యార్థుల అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు.





విద్యార్థులతో ముకాముఖీ చర్చ నిర్వహించి, అల్పాహారం మరియు భోజన సదుపాయాల నాణ్యత గురించి వివరంగా అడిగి తెలుసు కున్నారు. అల్పాహారం, భోజనం బావుంటుందా, సరిపోను పెడుతున్నారా అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల సమాదానికి సంతృప్తి చెందిన కలెక్టర్ భోజనం రుచిగా ఉందని ఎస్ఓను, వంట సిబ్బందిని ప్రశంసించారు. భవిష్యత్తులో కూడా ఇదే విధంగా ఆహార నాణ్యతను పాటించాలని స్పష్టంగా సూచించారు. చలికాలంలో విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఆర్ ఓ. ప్లాంటు ఏర్పాటు చేస్తామని తెలిపారు. సోలార్ విద్యుత్తు ఏర్పాటు చేశారు కానీ మరమ్మతులు చేపించాల్సి ఉందని ఎస్ఓ కోరగా తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ రవి కుమార్, ఎస్ ఓ మహేశ్వరి, సిబ్బంది పాల్గొన్నారు.

# జనజాగరణ సమితి ఆధ్వర్యంలో శోభ యాత్ర

స్టేషన్ ఘనపూర్, నవంబర్28,మేజర్ న్యూస్(సూర్య): జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్ డివిజన్ కేంద్రంలోని శ్రీ తిరుమలనాథ స్వామి ఆలయం వద్దనుంచిజన జాగరణ సమితి ఆధ్వర్యంలో గురువారం పురవీధుల గుండా స్థానిక శివునిపల్లిలోని నగరేశ్వర ఆలయం వరకు శోభయాత్ర నిర్వహించారు.సనాతన హిందు ధర్మాన్ని కాపాడలంటూ కరపత్రాల ద్వారా ప్రజలకు తెలియజేశారుఈ కార్యక్రమంలో హిందూ సంఘాల నాయకులు గోనెల రమేష్, కురోజు సదానంద చారి, అందే వేణు, కందుకూరి వేణు, వడ్లకొండ రవి శంకర్, వేముల శ్రీనివాస్, శాగ సురేష్, కొలనుపాక శరత్ కుమార్, రడపాక ప్రదీప్, గాదె పృథ్వీ హిందూ బంధువులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## కోటగుళ్లలో సత్యనారాయణ వ్రతాలు,

# కార్తీక వనభోజనాలు

### వేద పండితులకు ఘన సన్మానం





గణపురం (రూరల్) నవంబర్ 28 మేజర్ న్యూస్ సూర్య: కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళ లో కార్తీక మాస ఉత్సవాలను పురస్కరించుకొని గురువారం కోట గుళ్ళు పరిరక్షణ కమిటీ



ఆధ్వర్యంలో సామూహిక సత్యనారాయణ వ్రతాలు కార్తీక వనభోజనాల కార్యక్రమం నిర్వహించారు. ప్రతి సంవత్సరం ఆలయ ప్రాంగణంలో కార్తీక మాస ఉత్సవాలను పురస్కరించుకొని సత్యనారాయణ వ్రతాలు కార్తీక వనభోజనాలు నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది. అదేవిధంగా దక్షిణ ముఖ ఆంజనేయ స్వామి దేవాలయ అర్చకులు, వేద పండితులు గోవర్ధన వేణుగోపాలాచార్యులు, సాయిబాబా దేవాలయ అర్చకులు వినయ్, కోట గుళ్ళు అర్చకులు జూలపల్లి నాగరాజు లను శాలువాలు పట్టు వస్త్రాలతో ఘనంగా సన్మానించారు. పూజా కార్యక్రమాల అనంతరం భక్తులకు ఆశీర్వచనాలు తీర్థప్రసాదాలను అందజేశారు.



## విద్యార్థులు ఉన్నత లక్ష్యంతో చదవాలని

**జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద**

**రంగసాయిపేట ప్రభుత్వ ప్రాథమిక, ఉన్నత పాఠశాలను తనిఖీ చేసిన కలెక్టర్**

వరంగల్ టౌన్, నవంబర్ 28, మేజర్ న్యూస్ సూర్య: విద్యార్థులు ఉన్నత లక్ష్యంతో చదవాలని, లక్ష్యసాధనకు నిరంతరం కృషి చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు. గురువారం వరంగల్ నగరంలోని రంగసాయిపేట ప్రభుత్వ బాలికల ప్రాథమిక, ఉన్నత పాఠశాలలను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలల్లో వసతుల గురించి అడిగి తెలుసుకున్నారు. వండిన మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని తెలిపారు.పాఠశాలల పరిసరాలను పరిశీలించారు. పరిశుభ్రతను పాటించాలన్నారు. పిల్లల చదువుకు అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. చదువుతోనే అభివృద్ధి, సమాజంలో గౌరవమని అన్నారు. ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు సామాన్య శాస్త్రం పాఠాలను కలెక్టర్ పిల్లలకు ప్రశ్నలు వేస్తూ సమాధానాలు రాబట్టి ఉత్సాహపరిచారు. కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయులు తదితరులు ఉన్నారు.



# నేడు ప్రజాపాలన ప్రజా విజయోత్సవాల ర్యాలీ, కళా ప్రదర్శనల కార్యక్రమం నిర్వహణ

**జూనియర్ కళాశాల మైదానం నుండి ర్యాలీ ప్రారంభం**

**ప్రజాప్రతినిధులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలి**

**జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్**



ములుగు, సూర్యప్రతినిధి నవంబర్ 28 (మేజర్ న్యూస్): జిల్లా కేంద్రంలో ప్రజా పాలన ప్రజా విజయోత్సవాల ర్యాలీ, కళా ప్రదర్శనలు శుక్రవారం (నేడు) నిర్వహించడం జరుగుతుందనీ, ప్రజాప్రతినిధులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలనీ జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. పిలుపునిచ్చారు. గురువారం జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. ప్రజాపాలన ప్రజా విజయోత్సవాల కార్యక్రమం నిర్వహించనున్న జిల్లా కేంద్రంలోనీ డిఎల్ ఆర్ గార్డెన్ ను సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం ఏర్పడి సంవత్సర కాలం పూర్తవుతున్న నేపథ్యంలో ప్రజా పాలన ప్రజా విజయోత్సవ కార్యక్రమాలను రాష్ట్ర ప్రభుత్వం ఘనంగా నిర్వహిస్తుందని, ఇందులో భాగంగా నవంబర్ 29న జిల్లా కేంద్రంలోని జూనియర్ కళాశాల నుండి ప్రజాపాలన ప్రజా విజయోత్సవాల ర్యాలీ మధ్యాహ్నం 1.30 గంటలకు ప్రారంభమయి, డిఎల్ ఆర్ గార్డెన్ చేరుకొని మధ్యాహ్నం 3 గంటలకు నుండి రాష్ట్రం నుంచి ప్రజా ప్రభుత్వం పిలిచింది పేరుతో అంతడుపుల నాగరాజు సారథ్యంలో ములుగు జిల్లాకు విచ్చేసి వివిధ కళా రూపాలలో ప్రభుత్వ కార్యక్రమాలు, గత సంవత్సర కాలంలో సాధించిన విజయాలను తెలుపుతూ ప్రజాపాలన ప్రజా విజయోత్సవాల కార్యక్రమం నిర్వహించనున్నట్లు, ఈ కార్యక్రమానికి రాష్ట్ర పంచాయితి రాజ్ గ్రామీణ అభివృద్ధి గ్రామీణ నీటి సరఫరా మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి సీతక్క, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యే, ప్రజా ప్రతినిధులు హాజరవుతారని, ప్రజలు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమములో అదనపు కలెక్టర్ రెవిన్యూ సి హెచ్ మహేందర్ జి, ఆర్డీఓ వెంకటేష్, డిపిఓ దేవ్ రాజ్, డిపిఆర్ఓ రఫీక్, ములుగు ఎమ్మార్వో విజయభాస్కర్, ఎంపిఓ రహీం, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అజీజ్ ఖాన్ బాధ్యతలు స్వీకరణ

**శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీ కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామిరెడ్డి**



హనుమకొండ , నవంబర్ 28 ,మేజర్ న్యూస్ సూర్య: హనుమకొండ జిల్లా గ్రంథాలయం సంస్థ చైర్మన్ గా మహమ్మద్ అజీజ్ ఖాన్ గురువారం రెండవ సారి బాధ్యతలు స్వీకరించారు. జిల్లా గ్రంథాలయ సంస్థ లో జరిగిన ఈ కార్యక్రమంలో పలువురు ఎమ్మెల్యే లు, ఇతర ప్రజాప్రతినిధులు శుభాకాంక్షలు తెలిపారు. వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి, వర్ధన్నపేట శాసనసభ్యులు కేఆర్ నాగరాజు, కుడా చైర్మన్ ఇనగల వెంకట్రామిరెడ్డి, ఎమ్మెల్సీ బస్వారాజు సారయ్య, వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎర్రబెల్లి స్వర్ణ , రాష్ట్ర నాయకులు దొమ్మటి సాంబయ్య, రాష్ట్ర గ్రంథాలయం సంస్థ చైర్మన్ రియాజ్ తదితరులు శుభాకాంక్షలు తెలిపారు. తొలుత జిల్లా కేంద్ర గ్రంథాలయంలోసరస్వతి చిత్ర పటానికి పూలమాల వేశారు.అనంతరంస్థానికంగా ఏర్పాటు చేసిన సభలో ప్రమాణ స్వీకారం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ ప్రపంచంలో మేదో శక్తిని పెంపొందించాలంటే మేధావులను తయారు చేయాలన్న గ్రంథాలయలు వారధిగా ఉంటాయన్నారు. ప్రస్తుత సమాజంలోఇంటర్నెట్ కాలంలో గ్రంథాలయాలకుఆదరణ కరువైందన్నారు. నూతన చైర్మన్ గా ఎన్నికైన అజిజ్ ఖాన్ గ్రంథాలయాలకు పూర్వవైభవం తీసుకు రావాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో రావడానికి కృషి చేసిన ప్రతి ఒక్కరికి సమయానుకూలముగా సముచిత స్థానం కల్పించే బాధ్యత తనది అని ఎమ్మెల్యే నాయిని పేర్కొన్నారు. గతంలో తాను చైర్మన్ గా ఉన్నప్పుడుగ్రంథాలయాల్లో ఇంటర్నెట్ (వైఫై ) సేవలను ప్రారంభించడం జరిగిందని అన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, అభిమానులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రం ఆకస్మిక తనిఖీ

**హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావిణ్య**

పరకాల రూరల్ నవంబర్ 28 మేజర్ న్యూస్ పరకాల మండలం లక్ష్మీపురం గ్రామంలో పరకాల సింగల్ విండో సొసైటీ ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. గురువారం హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య. వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. వరి ధాన్యం కొనుగోలు కేంద్రం నుండి ధాన్యం ఎగుమతి దిగుమతులపై సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం రికార్డులను పరిశీలించారు. కొనుగోలు కేంద్రం వద్ద ఆరబోసిన వరి ధాన్యం తేమశాతం పరిశీలించడం జరిగింది. అదేవిధంగా ధాన్యం కొనుగోలు కేంద్రం వద్ద ప్యాడి మిషన్ ఎందుకు పనిచేయడం లేదు అని త్వరగా దానిని రిపేర్ చేయించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు . రైతులకు ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద గన్ని సంచుల కొరత లేకుండా సంబంధిత అధికారులు చూసుకోవాలని రైతులకు ఇలాంటి సమస్యలు లేకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. అనంతరం జిల్లా కలెక్టర్ ప్రావీణ్య రైతులతో ముచ్చటించారు. రైతుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా గ్రామ రైతు ఆముదాలపెల్లి శ్రీనివాస్ కలెక్టర్ తో రైస్ మిల్లు వద్ద రైతులు పడుతున్న ఇబ్బందుల గురించి మొర పెట్టుకున్నారు. ఇటీవల రైస్ మిల్లర్ల వద్దకు వరి ధాన్యం తీసుకు వెళ్తే 15 బస్తాలు తరుగు తీసివేయడం జరిగిందని దొడ్డు రకం వరి ధాన్యానికి తరుగు తీయడం ఇదేమిటి అని అడుగుతే రైస్ మిల్లు యాజమాన్యం నిర్లక్ష్యపు సమాధానం చెబుతున్నారని కలెక్టర్ కు తెలపడం జరిగింది. స్పందించిన కలెక్టర్ ప్రావీణ్య సంబంధిత అధికారులకు సమస్యను పరిష్కరించాలని రైస్ మిల్ యజమాన్యం పై చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ డివిజన్ అధికారి డాక్టర్ కే నారాయణ. డిసిఓ నీరజ. తహసిల్దార్ ఏవి భాస్కర్. మండల పరిషత్ అభివృద్ధి అధికారి పెద్ది ఆంజనేయులు. మండల వ్యవసాయ శాఖ అధికారి శ్రీనివాస్. మండల పంచాయతీ అధికారి భాస్కర్. సొసైటీ కార్యదర్శి నాగరాజు. సింగల్ విండో డైరెక్టర్ కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు కట్కూరి దేవేందర్ రెడ్డి. బుర్రి బిక్షపతి. గ్రామ మాజీ సర్పంచ్ ఆముదాల పెల్లి మల్లేశం గౌడ్ మాజీ ఎంపీటీసీ సునీత శ్రీనివాస్. పలు శాఖల అధికారులు రైతులు తదితరులు పాల్గొన్నారు.







### అంగన్వాడి కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

పరకాల మండలం లక్ష్మీపురం గ్రామం లో అంగన్వాడి కేంద్రాన్ని గురువారం జిల్లా కలెక్టర్ ప్రావిణ్య ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. తనిఖీల్లో భాగంగా అంగన్వాడి కేంద్రంలో పిల్లలకు ఎలాంటి సమస్యలు ఉన్నాయని అంగన్వాడీ ఆయాను అడిగి తెలుసుకున్నారు. అంగన్వాడి కేంద్రంలోని స్టోర్ రూమ్ మరియు సామాగ్రిని పరిశీలించారు. పిల్లలను ఆకర్షితులను చేసే విధంగా గోడలపై చిత్రాలు వేయడం పరిసర ప్రాంతాలు శుభ్రంగా ఉంచడం పై అంగన్వాడీ టీచర్ ను ఆయాను జిల్లా కలెక్టర్ ప్రావీణ్య అభినందించారు.

# సీసీఐ పత్తి కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన కలెక్టర్

## పత్తి కొనుగోలు రికార్డులు, ధర్మకాంట పరిశీలన

## హనుమాన్ జిన్నింగ్ మిల్ యంత్రాల పరిశీలన

## పత్తి రైతుల సమస్యలను అడిగి తెలుసుకున్న

## జిల్లా కలెక్టర్ ప్రావిణ్య

పరకాల రూరల్ నవంబర్ 28 మేజర్ న్యూస్: పరకాల మండలం కామారెడ్డి పల్లి గ్రామ శివారులోని హనుమాన్ జిన్నింగ్ మిల్లును గురువారం హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య ఆకస్మికంగా తనిఖీ చేశారు. జిన్నింగ్



మిల్లులో సిసిఐ పత్తి కొనుగోలు రికార్డులను ధర్మ కాంట మరియు పత్తి తేమ శాతాన్ని ను పరిశీలించారు. అనంతరం హనుమాన్ జిగ్నింగ్ మిల్లు యంత్రాలను పరిశీలించి పత్తి కొనుగోలు కేంద్రాల వద్ద రైతులు పడుతున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రావిణ్య మాట్లాడుతూ హనుమాన్ జిన్నింగ్ మిల్లులో సిసిఐ వారు 665 మంది



రైతుల వద్ద 24 వేల క్వింటానుల పత్తి కొనుగోలు చేయడం జరిగిందని అట్టి రైతులకు 20 కోట్ల రూపాయలు సీసీఐ వారు చెల్లించడం జరిగిందని తెలియజేశారు. అదేవిధంగా రైతులను మోసం చేయాలని ఎవరైనా దళారి అవతారం ఎత్తి మోసం చేసినచో వారిపై చట్టరీత్యా చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ డివిజన్ అధికారి డాక్టర్ కే



నారాయణ. తహసిల్దార్ ఏవి భాస్కర్. మండల పరిషత్ అభివృద్ధి అధికారి పెద్ది ఆంజనేయులు. ఇన్చార్జి మున్సిపల్ కమిషనర్ సుష్మ. మండల పంచాయతీ అధికారి భాస్కర్. సీసీఐ అధికారులు హనుమాన్ జిన్నింగ్ మిల్ యజమాన్యం బాబురావు .రవీందర్. పలు శాఖల అధికారులు మరియు రైతులు తదితరులు పాల్గొన్నారు.

### కుల గణన సర్వే ఆన్లైన్ కేంద్రాన్ని పరిశీలించిన కలెక్టర్

పరకాల పట్టణ కేంద్రంలోని సమగ్ర కుటుంబ కుల గణన నమోదు చేసి ఆన్లైన్ చేస్తున్న కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ప్రావీణ్య పరిశీలించారు. కుల గణన ఫామ్ లు ఆన్లైన్ చేసేటప్పుడు తప్పుడు తడకలు లేకుండా సరిగా పరిశీలించి ఆన్లైన్ చేయాలని సర్వే చేసిన అధికారి ఆన్లైన్ చేసేటప్పుడు తప్పకుండా కంప్యూటర్ ఆపరేటర్ వద్ద ఉండాలని సూపర్వైజర్లు ఎప్పటికప్పుడు పరిశీలించాలని నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.

# డేటా ఎంట్రీ నమోదు పరిశీలన

## సర్వే వివరాలు సరిగా నమోదు చేయాలి

## హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావిణ్య



ఆత్మకూర్, నవంబర్ 28 (సూర్య న్యూస్):సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే వివరాల నమోదులో భాగంగా ఎన్యుమరేటర్లు, డేటా ఎంట్రీ ఆపరేటర్లు నమోదు చేసిన అన్ని వివరాలను సమగ్రంగా ఉన్నాయా లేదా అని సరిచూసుకున్న తర్వాతనే ఫైనల్ సబ్మిట్ చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి ప్రావిణ్య అన్నారు. గురువారం హనుమకొండ జిల్లా గూడెప్పాడు క్రాస్ వద్ద ఉన్న విట్స్ కళాశాలలో సర్వే వివరాల నమోదు చేసేందుకు ఏర్పాటు చేసిన డేటా ఎంట్రీ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ కేంద్రంలో దామెర, శాయంపేట, ఆత్మకూరు మండలాలకు సంబంధించిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే వివరాలను ఎన్యుమరేటర్ల సహకారంతో డేటా ఎంట్రీ ఆపరేటర్లు నమోదు చేస్తుండగా కలెక్టర్ పరిశీలించారు. సర్వే వివరాలను నమోదు చేస్తుండగా వాటి వివరాలను అధికారులను, ఎన్యుమరేటర్లను, డేటా ఎంట్రీ ఆపరేటర్లను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రావిణ్య మాట్లాడుతూ సూపర్వైజర్లు ప్రతిరోజు ఆయా మండలాలకు సంబంధించిన సర్వే పత్రాలను డేటా ఎంట్రీ సెంటర్ కు తీసుకువచ్చి నమోదు చేసిన అనంతరం తిరిగి ఆయా మండలాలకు చెందిన మండల పరిషత్ కార్యాలయాల్లో పకడ్బందీగా భద్రప రచాలన్నారు. ఎలాంటి తప్పులు దొర్లకుండా సర్వే వివరాలను నమోదు చేయాలన్నారు. అదేవిధంగా పరకాల మున్సిపాలిటీకి సంబంధించి సర్వే వివరాలను పరకాల పట్టణంలో నమోదు చేస్తున్న కేంద్రాన్ని కలెక్టర్ పరిశీలించి వివరాలను అధికారులు అని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో పరకాల ఆర్డీవో డాక్టర్ కె.నారాయణ, ఆత్మకూరు మండల ప్రత్యేక అధికారి రాజేందర్, తహసీల్దార్లు జగన్మోహన్ రెడ్డి, భాస్కర్, ఎంపీడీవోలు శ్రీనివాస్ రెడ్డి, ఫణి చంద్ర, ఎంపీవోలు, ఎంపీఎస్వోలు, ఎన్యుమరైటర్లు, డేటా ఎంట్రీ ఆపరేటర్లు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి




## జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

## అంగరంగ వైభవంగా ప్రజా పాలన ప్రజా విజయోత్సవాలు

## అలరించిన సాంస్కృతిక సారథి కళాకారుల ఆటాపాట

## ప్రజాపాలన విజయోత్సవాలను కుడా చైర్మన్ తో కలసి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించిన కలెక్టర్

వరంగల్ టౌన్, నవంబర్ 28, మేజర్ న్యూస్ సూర్య: రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అర్హులైన ప్రజలు సద్వినియోగం చేసుకోవాలనిజిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడి ఏడాది పూర్తవుతున్న సందర్భంగా జిల్లా కేంద్రంలోని కాకతీయ మెడికల్ కాలేజి ఎన్ఆర్ఐ మిలినియం ఆడిటోరియంలో సమాచార పౌర సంబంధాల శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రజాపాలన విజయోత్సవాలను కుడా చైర్మన్ ఇనగల వెంకట్రామిరెడ్డి, డిపిఆర్ఓ ఆయుబ్ అలీ తో కలసి కలెక్టర్జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాలను ప్రారంభించారు.ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా మాట్లాడుతూ రాష్ట్రంలోని పేదల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తున్నదని, ఇందులో భాగంగానే ప్రజల సంక్షేమానికి గ్యారెంటీలను అమలు చేస్తోందని తెలిపారు.



అలరించిన సాంస్కృతిక ప్రదర్శనలు..

తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు, పండగల ప్రాముఖ్యతను చాటుతూ ప్రముఖ రాష్ట్ర జానపద కళాకారుడు అంతడపుల



నాగరాజు బృందం ప్రదర్శించిన నృత్యరూపకం ప్రత్యేకంగా నిలిచింది. తెలంగాణ అమరవీరులు, కవులు, కళాకారులు, పల్లెసంస్కృతి, గ్రామదేవతల బోనాలు, పోతురాజుల విన్యాసాలు, గణేశ్ ఉత్సవాలు, బతుకమ్మ వేడుకలు, పీరీలు, దేశభక్తి, సమ్మక్కసారలమ్మ పూజలను ప్రతిబింబిస్తూ తమ అభినయాలతో అలరించారు.తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ కళాకారులు చక్రాల రఘు, బృందం తమ ప్రదర్శనలతో ఆహుతులను ఆకట్టుకొన్నాయి. అంతకు ముందు వరంగల్ జిల్లా సాంస్కృతిక సారథి కళాకారులు ఆలపించిన పాటలు, నృత్యాలు ప్రజాపాలన విశిష్టత చాటాయి. వివిధ ప్రదర్శనలతో ఆడిటోరియం ప్రాంగణమంతా సందడిగా మారింది. ఈ కార్యక్రమంలో ఎన్పిడిసిఎల్ ఎస్ ఈ మధుసూదన్, ఆర్డీఓ సత్యపాల్ రెడ్డి, జిల్లా ఎస్సి అధికారి భాగ్యలక్ష్మి, తహసీల్దార్ ఇక్బాల్, పలువురు కళాకారులు, కళాభిమానులు ప్రజలు పాల్గొన్నారు.

# గ్రంథాలయాల ద్వారా సేవ చేసే అవకాశం రావడం అదృష్టం

**కొత్తగా ఏర్పడిన జనగామ జిల్లాలో జిల్లా గ్రంథాలయ భవనం లేదు**

**అందరికీ ఉపయోగపడే విధంగా ఆధునిక సాంకేతికత, మౌలిక వసతులతో జిల్లా గ్రంథాలయం ఏర్పాటు చేస్తాం**

**బిఆర్ఎస్ నాయకులు గగ్గోలు పెడుతూ గందరగోళం సృష్టిస్తున్నారు**

**కేసీఆర్ విద్యా వ్యవస్థను నాశనం చేశాడు**

**ధరణి అడ్డం పెట్టుకొని వేల కోట్ల ఆస్తులను కూడబెట్టుకున్నారు**

**నీతి, నిజాయితీ అనే పదం బిఆర్ఎస్ డిక్షనరీలోనే లేదు**

**బిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన పాపాలు ఒక్కొక్కటి బయటకు వస్తున్నాయి**

**కేటీఆర్ జైలుకు వెళ్లడంలో ఎలాంటి అనుమానం లేదు**

**బిఆర్ఎస్, బీజేపీ చేస్తున్న విష ప్రచారాలను కాంగ్రెస్ కార్యకర్తలు తిప్పి కొట్టాలి: కడియం శ్రీహరి**

రఘునాథపల్లి నవంబర్ 28 మేజర్ న్యూస్ సూర్య:-జనగామ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మారుజోడు రాంబాబు ప్రమాణ స్వీకార కార్యక్రమానికి జనగామ జిల్లా పార్టీ అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి తో కలిసి మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అనంతరం జిల్లా కేంద్రంలోని ఎన్ఎమ్మార్ గార్డెన్స్ లో నిర్వహించిన అభినందన సభలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూజనగామ జిల్లా కేంద్రంలో ఆధునిక సాంకేతికతతో అన్ని రకాల మౌలిక వసతులతో విద్యార్థులకు, నిరుద్యోగులకు, ప్రజలకు ఉపయోగపడే విధంగా జిల్లా గ్రంథాలయాన్ని త్వరలోనే నిర్మిస్తామని హామీ ఇచ్చారు. గ్రంథాలయాల ద్వారా సేవ చేసే అవకాశం రావడం అదృష్టమని తెలిపారు. నూతన జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గా పదవి బాధ్యతలు చేపట్టిన మారుజోడు రాంబాబు కు శుభాకాంక్షలు తెలిపారు. గ్రంథాలయం ఏర్పాటు ప్రజలకు ఉపయోగపడే విధంగా ఉండాలని, గ్రంథాలయాల అభివృద్ధికి తన పూర్తి సహాయ సహకారాలు ఉంటాయని తెలిపారు. డిసెంబర్ 7వ తేదీకి రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి సంవత్సర కాలం పూర్తి అవుతున్న సందర్భంగా ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ కార్యక్రమాల పై ప్రజా పాలన విజయోత్సవ సంబరాలు నిర్వహిస్తుంటే బిఆర్ఎస్, బీజేపీ లు గగ్గోలు పెడుతూ గందరగోళం సృష్టిస్తున్నారని మండిపడ్డారు. దేశంలో ఏ రాష్ట్ర ప్రభుత్వం చేయని విధంగా ఒకే ఏడాదిలో 20వేల 700పంట రుణాలను మాఫీ చేసిందని, అలాగే ఒకే ఏడాదిలో 50వేల ఉద్యోగ నియామకాలను చెప్పటిన ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమని తెలిపారు. మేమే నోటిఫికేషన్ ఇచ్చామని చెప్పుకుంటున్న బిఆర్ఎస్ ఉద్యోగాలు ఇవ్వకుండా గాడిదలు కాసిందా అని ఏద్దేవా చేశారు. రాష్ట్రంలో కేసీఆర్ విద్యా వ్యవస్థను నాశనం చేశారాని, దేశంలో ఏ రాష్ట్రంలో జరగని విధ్వంసం జరిగిందని ఆరోపించారు. నియంత పాలనతో అధికారాన్ని, ధరణిని అడ్డం పెట్టుకొని వేల కోట్ల ఆస్తులను కూడబెట్టుకున్నారని అన్నారు. అవినీతి గురించి మాట్లాడే నైతిక అర్హత బిఆర్ఎస్ పార్టీకి, నాయకులకు లేదని స్పష్టం చేశారు. నీతి, నిజాయితీ అనే పదం బిఆర్ఎస్ డిక్షనరీలోనే లేదని అన్నారు. కేటీఆర్ కు రెండు భయాలు ఉన్నాయని,





మొదటిది హరీష్ రావు బిఆర్ఎస్ పార్టీని ఎక్కడ హస్తగతం చేసుకుంటాడో అని, రెండవది అవినీతి, అక్రమాలు బయటపడి ఎక్కడ జైలుకు పోతాననో భయంతో ఉన్నాడని తెలిపారు. కేటీఆర్ తప్పు చేసాడు కాబట్టే పదే పదే జైలుకు పోవడానికి సిద్ధం అని అంటున్నాడని, కేటీఆర్ జైలుకు పోవడంలో ఎలాంటి అనుమానం అవసరం లేదని తెలిపారు. బిఆర్ఎస్, బీజేపీ చేసే విష ప్రచారాలను కాంగ్రెస్ కార్యకర్తలు ధీటుగా తిప్పి కొట్టాలని, సోషల్ మీడియా వేదికగా ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకువెళ్ళని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బాల్య వివాహ్ ముక్త్ భారత్ పోస్టర్స్ ఆవిష్కరణ

**బాల్య వివాహ రహిత జిల్లాగా మారుద్దాం**

**ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దేందుకు కలిసి కృషి చేద్దాం**

**హనుమకొండ జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య**



హన్మకొండ ప్రతినిధి, నవంబర్ 28, మేజర్ న్యూస్ సూర్య: జిల్లా బాలల పరిరక్షణ విభాగం, షేర్ ఎన్జీవో ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయంలో బాల్య వివాహ రహిత భారత్ కాంపెయిన్ లో భాగంగా బాల్య్ వివాహ్ ముక్త్ భారత్ పోస్టర్స్ ను కలెక్టర్ పి. ప్రావీణ్య ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ చిన్న వయసులోనే బాల బాలికలకు వివాహం చేయడం వల్ల వారి భవిష్యతుకు ఆటంకం కలుగుతుంది అని బాల్య వివాహ నిర్మూలనపై ప్రతి ఒక్కరికి అవగహన కల్పించాలి అని అందుకు తగిన ప్రణాళికలు రూపొందించుకొని, జిల్లాలోని అన్ని గ్రామాలు, మండలంలో విస్తృతంగా ప్రచార కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు. బాల్య వివాహ నిర్మూలన జిల్లాగా మార్చాలని, కలెక్టర్ పిలుపు నిచ్చారు. బాల్య వివాహల పై, పిర్యాదు చేయడానికి చైల్ హెల్ప్ లైన్ నెంబర్ 1098 లేదా 100 కి సంప్రదించాలని కోరారు. సమాచారం అందించిన వ్యక్తుల వివరాలను గొప్యంగా ఉంచుతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి జయంతి, సీనియర్ అసిస్టెంట్ వెంకటరమణ, ఈఓ సింధూరాణి, చైల్ హెల్ప్ లైన్ కోఆర్డినేటర్ భాస్కర్, షేర్ ఎన్జీవో కౌన్సిలర్ జి. రాజేష్ కుమార్, సిబ్బంది జ్ఞానేశ్వరి, జమున, చామంతి, జగన్ పాల్గొన్నారు.

# ఆర్టిసి అధికారులపై చర్యలు తీసుకోవాలి



తొర్రూర్, నవంబర్ 28 మేజర్ న్యూస్ (సూర్య) : ఆర్ టి సి అధికారులపై చర్యలు తీసుకోవాలని అయ్యప్ప స్వాములు ఆందోళన చేపట్టిన సంఘటన తొర్రుర్ డిపోలో చోటుచేసుకుంది.తొర్రూరు ఆర్టీసీ డిపోలో ఆర్టీసీ డ్రైవర్ గా పని చేస్తున్న నాగరాజు అయ్యప్ప స్వామి మాల ధరించి డ్యూటీ కి వెళ్లే క్రమంలో రోజువారి బ్రీతింగ్ టెస్ట్ చేయడం ఉద్యోగస్తులకు దినసరి చర్యఅదే క్రమంలో అయ్యప్ప మాల ధరించిన నాగరాజుకు కానిస్టేబుల్ హేమలత బ్రీత్ ఎన్లైజర్ టెస్ట్ చేయబోగా నేను అయ్యప్ప మాల స్వామి ధరించాను చేయవద్దనీ కోరగా మాకు ఉన్న నియమ నిబంధన ప్రకారం ఎవరికైనా చేయక తప్పదని టెస్ట్ చేయడంతో అయ్యప్ప స్వాముల ఆగ్రహానికి గురికాక తప్పలేదు. అయ్యప్ప స్వాములు నిష్టగా 41 రోజుల కఠిన దీక్ష చేస్తారని అలాంటి వారికి ఎలా టెస్టులు చేస్తారని అయ్యప్ప స్వాములు నాగరాజుకు మద్దతుగా ఆర్టీసీ డిపోను గురువారం రోజున ఉదయం ముట్టడి కార్యక్రమం నిర్వహిస్తుండగా ఆర్టీసీ సిబ్బంది పోలీసు వారికి తెలియజేయగా వారి వద్దకు ఉటావుటిన తొర్రూర్ సబ్ ఇన్స్పెక్టర్ ఉపేందర్ అయ్యప్ప స్వాములను శాంతింప చేయడంలో తన వంతు కర్తవ్యం నిర్వహించినారు. డిపో మేనేజర్ పద్మావతి తో కలిసి స్వాములతో జరిపిన చర్చలలో పద్మావతి మునుముందు ఇలాంటి సంఘటనలు జరగకుండా చూసుకుంటామని అయ్యప్ప స్వాముల మనోభా వాలకు అనుగుణంగా నడుచుకుంటామని అయ్యప్ప స్వాముల మనో వేదన అర్థం చేసుకుంటున్నామని జరిగిన సంఘటన చింతిస్తున్నానని క్షమాప ణ లు తెలపడంతో అయ్యప్ప స్వాములు శాంతించి ధర్నా కార్యక్రమాన్ని విరమించుకున్నారు.

# మూఢ నమ్మకాలను విడనాడాలి

## ప్రతీ విషయం వెనుక సైన్స్ ఉంటుంది

## విద్యార్థుల ఫోకస్ భవిష్యత్ మీద ఉండాలి

## జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్




జనగామ అర్బన్, నవంబర్ 28, మేజర్ న్యూస్ సూర్య: విద్యార్థులలో శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించేందుకు చెకు ముఖి పోటీలు ఎంతో దోహద పడతాయని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. గురువారం జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో ఏకాశిల బి. ఈ. డి కాలేజ్ లో నిర్వహించిన చెక్ ముఖి జిల్లా స్థాయి పోటీల కార్యక్రమానికి ముఖ్య అతిధి గా కలెక్టర్ హాజరయ్యారు ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ సమాజానికి ఉపయోగపడేదాన్నే సైన్స్ అంటరన్నారు .ప్రతీ విషయం వెనుక సైన్స్ ఉందని ఎలాంటి మూఢ నమ్మకం లేదని గుర్తించాలన్నారు .విద్యార్థులు కుడా తరగతి గదిలో వినే పాఠాలను బయట ప్రాక్టికల్ గా చేయడం అలవాటు చేస్తే ఎన్నో కొత్త విషయాలు ఆవిష్కరణ అయ్యే అవకాశాలు ఉంటాయని తెలిపారు.ఇప్పుడు అన్ని రంగాల్లో సైన్స్, టెక్నాలజీ బాగా డెవలప్ అయ్యిందన్నారు . ఒకప్పుడు ప్రతీ పని మనమే చేసుకోవలిసి వచ్చేది అని కానీ ఇప్పుడు మన మీద బర్డెన్ తగ్గి మన




పనులను యంత్రాలతో చేసుకునే స్థాయి కి సైన్స్ అభివృద్ధి అయ్యిందన్నారు. ఇలాంటి పోటీలలో పాల్గొనేందుకు పిల్లలను తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు బాగా ప్రోత్సహించాలని తెలిపారు. ప్రతీ పోటీలో ఏదో ఒక కొత్త పరిజ్ఞానం విద్యార్థులకు వస్తుందన్నారు. పాఠశాల స్థాయి నుండే ఉన్నత చదువుల కోసం విద్య సంస్థ లను ఎన్నుకునే అవగాహన కలిగి ఉండాలని పేర్కొన్నారు. నేర్చుకున్న ప్రతీ సబ్జెక్ట్ మీద ఫోకస్ పెట్టాలని తరగతి గదిలో విన్న పాఠాలు భవిష్యత్ కోసం ఉపయోగ పడేలా తమ కేరిర్ ని మలుచుకోవాలన్నారు .ఉపాధ్యాయులు కూడా ఏ విధంగా భోధన చేస్తే విద్యార్థులకు సులభం గా అర్థం అవుతుందో అదే పద్ధతి లో పాఠాలను చెప్పాలని తెలిపారు. మూఢ నమ్మకాలను ప్రారదోలి సైన్స్ మీద అవగాహన కలిగించేలా కార్యక్రమాలను చేపట్టే జన విజ్ఞాన వేదిక టీం ను ఈ సందర్బంగా కలెక్టర్ అభినందించారు. 12 మండలాల నుండి వివిధ కేటగిరి లో జిల్లా స్థాయి కి వచ్చిన 37 టీం విద్యార్థులను కలెక్టర్ అభినందిస్తూ రాష్ట్ర స్థాయిలో జిల్లా కి ప్రథమ బహుమతి వచ్చేలా కృషి చేయాలనీ కలెక్టర్ తెలిపారు.ఈ సందర్బంగా జన విజ్ఞాన వేదిక ప్రచురించిన జీవ పరిణామం పుస్తకాన్ని కలెక్టర్, జన విజ్ఞాన వేదిక టీం సభ్యులు ఆవిష్కరించారు. కార్యక్రమం లో డి. ఈ. ఓ రమేష్, నిట్ ప్రొఫెసర్ కాశినాధ్, ఏకశిల బి ఈ డి కాలేజ్ ప్రిన్సిపాల్ మర్రెడ్డి, జిల్లా రవాణా శాఖ అధికారి రవీందర్, జన విజ్ఞాన వేదిక జిల్లా ప్రెసిడెంట్ రవీందర్ తదితరులు పాల్గొన్నారు




# సీఎం కప్ ను విజయవంతం చేయాలి

## క్రీడాకారులకు అన్ని సౌకర్యాలు సమకూర్చాలి

## హన్మకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య

హన్మకొండ ప్రతినిధి, నవంబర్ 28, మేజర్ న్యూస్ సూర్య: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించ తలపెట్టి సీఎం కప్ 2024ను విజయ వంతం చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అధికారులను ఆదేశించారు. ఈ మేరకు హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో గురువారం సాయంత్రం సీఎం కప్ నిర్వాహణపై సన్నాహక సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సీఎం కప్ తొలుత గ్రామ , మండల, జిల్లాస్థాయిలో వివిధ కమిటీల ఆధ్వర్యంలో పోటీలు నిర్వహించనున్నట్లు చెప్పారు. అన్ని స్థాయిలలో ప్రజాప్రతినిధులను భాగస్వాములు చేయాలన్నారు. పోటీల నిర్వహణ తేదీలు వేదికల వివరాలను ముందస్తుగా వెల్లడిస్తూ అధిక సంఖ్యలో క్రీడాకారులు పాల్గొనేలా చొరవ తీసుకోవాలన్నారు. ఈ పోటీలో పాల్గొనే క్రీడాకారులు ఏలాంటి అసౌకర్యాలకు గురి కాకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. మైదానాలు సిద్ధం చేయడంతో పాటు క్రీడాకారులకు భోజనం, విజేతలకు జ్ఞాపికలు, సర్టిఫికెట్లను ప్రధానం చేయాలన్నారు. అన్ని స్థాయిలలో పక్షపాతం లేకుండా ప్రతిభావంతులైన క్రీడాకారులను ఎంపిక చేసి రాష్ట్రస్థాయిలో హనుమకొండ జిల్లా ముందంజలో నిలిచేలా చూడాలన్నారు. జిల్లా రాష్ట్రస్థాయి పోటీలకు వేదికయ్యే హనుమకొండ జవహర్లాల్ నెహ్రూ స్టేడియంలోని మైదానాలను పూర్తిస్థాయిలో సిద్ధం చేయడంతో పాటు వసతికి సంబందించి మరమత్తులు సత్వరమే పూర్తి చేయాలన్నారు. అసంపూర్తిగా ఉన్న రెజ్లింగ్ హాల్ నిర్మాణం తో పాటు మిగతా క్రీడా సదుపాయాలను సమకూర్చాలన్నారు. జిల్లా క్రీడలు యువజన శాఖ అధికారి అశోక్ కుమార్ మాట్లాడుతూ వచ్చేనెల 7,8 తేదీలలో గ్రామస్థాయిలో, మండల స్థాయిలో 10 నుండి 12, జిల్లాస్థాయిలో 16 నుండి 21లో ఎంపిక చేసిన క్రీడల్లో పోటీలు జరుగుతాయన్నారు. అధికారులు సమన్వయంతో ఈ పోటీలను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ అశ్విని తానాజీ, అడిషనల్ కలెక్టర్ వెంకట్ రెడ్డి, జెడ్పి సీఈవో , డీపీఓ, డిఇఓ,డి ఎం అండ్ హెచ్ ఓ, తెలంగాణ అథ్లెటిక్స్, రెజ్లింగ్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శులు సారంగపాణి, మహ్మద్ కరీం, జిల్లాలోని వివిధ క్రీడ సంఘాల బాధ్యులు పి.రమేష్ రెడ్డి, టి.శ్యాం, శ్రీనివాస్ రెడ్డి, దస్రునాయక్ , లిల్లి ఫ్లోరెన్స్ క్రీడా శాఖ కోచ్ లు, వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ప్రజా ఆరోగ్యాన్ని పెంపొందించేందుకు కృషి చేయాలి



ములుగు, సూర్యప్రతినిధి నవంబర్ 28 (మేజర్ న్యూస్): ప్రజా ఆరోగ్యాన్ని మెరుగుపరిచేందుకు వైద్య ఆరోగ్యశాఖ అధికారులు సిబ్బంది కృషి చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ పిలుపునిచ్చారు. ఆరోగ్యం, వైద్య , కుటుంబ సంక్షేమ శాఖ, జాతీయ ఆరోగ్య మిషన్ ప్రజారోగ్యం కుటుంబ సంక్షేమంపై ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్య ఆరోగ్య అధికారుల కరదీపికను ములుగు జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎస్ గురువారం విడుదల చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈ కరదీపిక గ్రామీణ స్థాయిలో పనిచేసే ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలకు దోహదపడుతుందని తెలిపారు. ఈ కరదీపిక లోని అంశాలను ప్రజలకు అవగాహన కార్యక్రమాల ద్వారా తెలిపి వారి ఆరోగ్యాన్ని పెంపొందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ మహేందర్ జి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ గోపాలరావు , ఇన్చార్జి డెమో సంపత్ పాల్గొన్నారు.

# చట్టసభల్లో బీసీలకు స్థానం కల్పించాలి

## రాష్ట్ర కార్యదర్శి ముంజాల రాజేందర్ గౌడ్

## ఘనంగా మహాత్మా జ్యోతిరావు పూలేవర్ధంతి వేడుకలు

## బీసీ రాజ్యాధికార సమితి మండల అధ్యక్షునిగా వరిపెల్లి ఉప్పలయ్య నియామకం

నెల్లికుదురు నవంబర్ 28 మేజర్ న్యూస్(సూర్య): బీసీలకు మేం ఎంతో మాకు అంత రిజర్వేషన్ కల్పిస్తూ,42 శాతం రిజర్వేషన్ కల్పిస్తే రాజ్యాధికార దిశగా పోరాడుతామని బీసీ రాజ్యాధికార సమితి రాష్ట్రకార్యదర్శి ముంజాలరాజేందర్ గౌడ్ అన్నారు.గురువారంమండల కేంద్రంలోని స్థానిక గెస్ట్ హౌస్ లో బిసి రాజ్యాధికార సమితి మండలఇంచార్జ్ వరిపెల్లి ఉప్పలయ్య ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిరావు పూలేవర్ధంతి వేడుకలలో భాగంగాపూలే చిత్రపటానికి పూలమాలలు వేసినివాళులర్పించి, మండలకమిటీ సమావేశం నిర్వహించారు. ఈసమావేశానికి ముఖ్య అతిథులుగారాష్ట్ర కార్యదర్శి రాజేందర్ గౌడ్,మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు గండివీరేందర్ హాజరై బీసీ రాజ్యాధికార సమితి మండల అధ్యక్షులుగా వరిపల్లి ఉప్పలయ్యను నియమించి నియామక పత్రాన్ని అందజేశారు. అనం తరం మాట్లాడుతూజాతివివక్ష లేనిసమాజస్థాపన కోసంతన జీవితాన్ని అంకితం చేసిన మహానుభావు డు మహాత్మ జ్యోతిరావు పూలే అనికోనియాడారు.బీసీలకు జరిగే అన్యాయం పై పోరాడడానికి బీసీ రాజ్యాధికార సమితి ఏర్పడిందని అన్నారు. అంటేజీవో నెంబర్29, ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్, కామా రెడ్డి డిక్లరేషన్ ప్రకారం42 రిజర్వేషన్ కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన కులగణనలోబీసీలు సుమారుగా 65 నుంచి 70 శాతంఉంటారని అలాంటి బీసీలకు 70%చట్టసభల్లో చోటు కేటాయింపులతో పాటుగా బీసీలకు మంత్రిత్వచోటును కేటాయించాలని అన్నారు.శీతాకాల





సమావేశాలలోఅగ్ర పార్టీలైన 26 పార్టీల అధ్యక్షులను కలిసిబీసీలకు జరగా అన్యాయాలను చర్చించి ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద ధర్నా చేపడతామని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శిరాయనబోయిన వీరన్న,జిల్లా ప్రధాన కార్యదర్శి కడుపుగంటి శ్రీధర్,జిల్లా యూత్ కార్యదర్శి పులిగిల్ల లింగేష్,జిల్లా సామాజిక నాయకులుదండెం వెంకన్న,కుల సంఘాల నాయకులుపెరుమాండ్ల గుట్టయ్య గౌడ్,కుమ్మరి కుంట్ల మౌనేందర్,రత్నపురం యాకయ్య,ఎం వెంకన్న,వి సంపత్,సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు వేగంగా సమర్ధవంతంగా జరగాలి

### జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

మల్హోర్,28 మేజర్ న్యూస్ సూర్య : మండల కేంద్ర పరదిలోని పెద్దతుండ్ల, అడ్వాలపల్లి గ్రామలలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు కేంద్రాల పనితీరును తనిఖీ చేస్తూ, ట్యాబ్ ఎంట్రీలలో ఆలస్యం జరుగకుండా వేగంగా చేయాలని ఆదేశించారు. మిల్లింగ్ ఎంట్రీలు కూడా సకాలంలో చేయడం వల్ల రైతులకు డబ్బులు వేగంగా చెల్లించడానికి వీలుపడుతుందని తెలిపారు. సకాలంలో చెల్లింపు చేయడంతో రైతుల అవసరాలకు డబ్బు ఉపయోగపడుతుందని ఇది ఆయన పేర్కొన్నారు. కొనుగోలులో అధికారులు, సిబ్బంది మరింత జాగ్రత్తగా వ్యవహరించి, రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని సూచించారు.ఇటువంటి చర్యల ద్వారా ధాన్యం కొనుగోలు ప్రక్రియ పారదర్శకంగా,సమయానుకూలంగా జరుగుతుందని ఆయన





పేర్కొన్నారు. ఎఫ్ఏక్యూ వచ్చిన ధాన్యం కొనుగోలు లో జాప్యం చేయొద్దని సూచించారు.కొనుగోలు చేసిన ధాన్యం కేటాయించిన మిల్లులకు రవాణా చేయాలని ఆదేశించారు.కొనుగోలు కేంద్రాల్లో నిల్వ ఉండటం వల్ల ఇతర రైతులు ధాన్యం ఆరబెట్టటానికి. ఇబ్బంది వస్తుందని అందువల్ల తక్షణమే రవాణా చేయాలని సూచించారు. వరి కోతలు ముమ్మరంగా జరుగుతున్నాయని ధాన్యం ఎక్కువగా వచ్చే అవకాశం ఉన్నందున మరింత సన్నద్ధతో ఉండాలని స్పష్టం చేశారు.అనంతరం కె విబిసి మోడల్ స్కూల్ ను తనిఖీ చేసి విద్యార్థులు పుష్టి కరమైన ఆహారం మెను ప్రకారం ఇవ్వాలి అని అన్నారు.తాడి చర్లలో నిర్మించే లైబ్రరీ భవనాన్ని పరిశీలించారు. కులగణన డాటా ఎంట్రీ పరిశీలించి ఎలాంటి తప్పిదాలకు తావివ్వకుండ ఎంట్రీ చెయ్యాలి అని ఆదేశించారు.ఈ కార్యక్రమము లో తహసిల్దార్ రవి కుమార్, ఎసిఎస్ చైర్మన్ ఇప్ప మొండయ్య,అధికారులు,తదితరులు పాల్గొన్నారు.





## జిల్లాలో ఘనంగా ప్రజాపాలన ప్రజా విజయోత్సవాలు

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, నవంబర్28,మేజర్ న్యూస్ (సూర్య): మహబూబాబాద్ జిల్లాలో ఘనంగా ప్రజాపాలన ప్రజా విజయోత్సవాలు గురువారం నిర్వహించారు. మహబూబాబాద్ పట్టణంలోని ఇందిరానగర్ లోని గిరిజన భవన్ ప్రజాపాలన ప్రజా విజయోత్సవ కార్యక్రమాలను జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి గాజిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ పాల్గొన్నారు.జిల్లా స్థానిక,రెవెన్యూ అదనపు కలెక్టర్లు లెనిన్ వత్సల్ టొప్పో, వీరబ్రహ్మ చారి, మునిసిపల్ చైర్మన్ డాక్టర్ పాల్వాయి రాంమోహన్ రెడ్డి లతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.అనంతరం ప్రొఫెసర్ ఆలేఖ్య పంజాల చైర్పసన్ తెలంగాణ సంగీత నాటక అకాడమీ ఆద్వర్యంలోని బృందం ప్రభుత్వ వివిధ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై ప్రదర్శనలు ఇచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా స్థానిక,రెవెన్యూ అదనపు కలెక్టర్లు లెనిన్ వత్సల్ టొప్పో, వీరబ్రహ్మ చారి, మునిసిపల్ చైర్మన్ డాక్టర్ పాల్వాయి రాంమోహన్ రెడ్డి లతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. మునిసిపల్ వైస్ చైర్మన్ మార్నేని వెంకన్న, సి.పి.ఓ సుబ్బారావు, డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారి సైదులు, గ్రౌండ్ వాటర్ అధికారి సురేష్, బి.సి.డెవలప్మెంట్ అధికారి నరసింహస్వామి,మునిసిపల్ కమిషనర్ రవీందర్, మెప్మా అధికారి విజయ, మహబూబాబాద్ ఎం.ఆర్.ఓ భగవాన్ రెడ్డి, ఎన్. జి.ఓ అధ్యక్షులు రఫీక్, టి.ఎన్. జి.ఓ అధ్యక్షులు వి.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# ధాన్యం కొనుగోళ్ల వివరాలను ఓపీఎంఎస్‌లో ఎప్పటికప్పుడు నమోదు చేయాలి

### సర్వే డేటా ఎంట్రీ ప్రక్రియను త్వరితగతిన పూర్తిచేయాలి

### జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

పాలకుర్తి, నవంబర్ 28, మేజర్ న్యూస్ సూర్య: ధాన్యం కొనుగోళ్ల వివరాలను ఓపీఎంఎస్ లో ఎప్పటికప్పుడు నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ అధికారులను ఆదేశించారు. గురువారం జిల్లాలోని పాలకుర్తి మండలంలోని అయ్యంగారిపల్లె, ముత్తారం గ్రామ పంచాయతీల్లో ఐకేపీ ల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ సందర్శించి, పరిశీలించారు.ఈ సందర్భంగా కేంద్రంలో రైతులు ఆరబోసిన ధాన్యం తేమ శాతాన్ని, ధాన్యం కొనుగోళ్ల రిజిస్టర్ లను తనిఖీ చేసి, ఓపీఎంఎస్ లో ఎప్పటికప్పుడు నమోదు చేస్తున్నారా? రైతులు కేంద్రంలో ఆరబోసిన ధాన్యం తేమ శాతాన్ని ప్రతిరోజూ పరిశీలిస్తున్నారా? సకాలంలో ధాన్యాన్ని మిల్లులకు తరలిస్తున్నారా? కేంద్రంలో రైతులు ఆరబోసిన ధాన్యం కుప్పల గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. నిర్వాహకులు స్పందిస్తూ ఎప్పటికప్పుడు ధాన్యం కొనుగోలు వివరాలను ఓపీఎంఎస్ లో నమోదు చేస్తున్నామని, కేంద్రంలో రైతులు ఆరబోసిన ధాన్యం తేమ శాతాన్ని కూడా ప్రతిరోజూ పరిశీలించి, కావాల్సిన తేమ శాతానికి రాగానే కాంటా పూర్తిచేసి మిల్లులకు తరలిస్తున్నామని కేంద్ర నిర్వాహకులు కలెక్టర్ కు వివరించారు. ధాన్యం కొనుగోళ్లలో రైతులను ఇబ్బంది పెడితే కఠిన చర్యలు తప్పవని కేంద్ర నిర్వాహకులను హెచ్చరించారు. తాలు లేకుండా సరిచూసుకోవాలని, తేదీ, రైతు పేరు, ఫోన్ నంబర్, ధాన్యం కొనుగోళ్ళ పూర్తి వివరాలతో రిజిస్టర్లలో సక్రమంగా నమోదు చేయాలని, ధాన్యం కొనుగోలు పూర్తి కాగానే అదే రోజు మిల్లులకు తరలించాలని, కేంద్రాల్లో ఎక్కువ రోజుల వరకు నిల్వ చేయకూడదని కేంద్ర నిర్వాహకులను ఆదేశించారు. అనంతరం పాలకుర్తి ఎంపీడీఓ కార్యాలయంలో నిర్వహిస్తోన్న సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే డేటా ఎంట్రీ ప్రక్రియను కలెక్టర్ పర్యవేక్షించారు.ఈ సందర్భంగా ఎంత మంది ఆపరేటర్ లు ఇక్కడ డేటా ఎంట్రీ చేస్తున్నారు? ఎవరెవరు ఎన్నెన్ని ఫార్మ్ లను పూర్తిచేశారు? అని అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు.డేటా ఎంట్రీ ని ఎంత తొందరగా వీలైతే అంత తొందరగా ఉదయమే స్టార్ట్ చేయాలనీ,ప్రతి ఒక్కరు కనీసం రోజుకు 50 వరకు



ఫార్మ్ లను నమోదు చేయాలని, ఈ ప్రక్రియను త్వరితగతిన పూర్తిచేయాలని, దీనిపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు.అలాగే ట్రంకు పెట్టెల్లో భద్రపరిచిన సర్వే ఫార్మ్ లను తనిఖీ చేసి, ఎన్యూమరేషన్ బ్లాకుల వారీగా ఫార్మ్ లను డేటా ఎంట్రీ ఆపరేటర్ లకు ఇవ్వాలని సూచించారు.డేటా ఎంట్రీ పూర్తి కాగానే మళ్ళీ జాగ్రత్త గా వాటిని భద్ర పరచాలాన్నారు కలెక్టర్ వెంట తహసీల్దార్ శ్రీనివాస్, సంబంధిత అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



# దీక్షా దివస్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి




## బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు నర్సింహ నాయక్

రాయపర్తి,నవంబర్ 28( మేజర్ న్యూస్ సూర్య):నేడు వరంగల్ జిల్లా లో నిర్వహించే దీక్షా దివస్ కార్యక్రమానికి బి ఆర్ ఎస్ నాయకులు భారీగా తరలి వచ్చి విజయవంతం చేయాలని బి ఆర్ ఎస్ మండల అధ్యక్షుడు మునావత్ నర్సింహ నాయక్ అన్నారు.గురువారం మండల కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాని గార్డెన్స్ లో వరంగల్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో దీక్ష దివస్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని అన్నారు.మండలంలోని అన్ని గ్రామాల నుండి భారీ ఎత్తున బైక్ ర్యాలీతో బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని విజయ వంతం చేయాలని కోరారు.

ఈ కార్యక్రమంలో జిల్లా పార్టీ నాయకులు బిల్లా సుధీర్ రెడ్డి,మాజీ ఎంపీపీ జినుగు అనిమి రెడ్డి,మాజీ జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్, మాజీ రైతు బందు అధ్యక్షుడు ఆకుల సురేందర్ రావు, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, మండల పార్టీ నాయకులు ఎలమంచ శ్రీనివాస్ రెడ్డి, బద్రు నాయక్, ముద్రబోయిన సుధాకర్, చందు రామ్ తదితరులు పాల్గొన్నారు.



## మహాత్మ జ్యోతి రావ పూలే వర్ధంతి వేడుకలు

చిట్యాల, నవంబర్ 28, మేజర్ న్యూస్: సామాజిక వేత్త మహాత్మ జ్యోతిరావు పూలే 134వ వర్ధంతి వేడుకలను గురువారం మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జ్యోతిరావు పూలే చిత్రపటానికి అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర నాయకులు పుల్ల మల్లయ్య పూలమాలలు వేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అణగారిన వర్గాలలో కుల నిర్మూలన ద్రృక్పదాన్ని బోధించి అగ్రకుల దోపిడి వర్గానికి వ్యతిరేకంగా అట్టడుగు వర్గాలను, సామాజిక విప్లవ దిశగా మేల్కొపిన సామాజిక మహాత్మా జ్యోతిరావు పూలే అని చెప్పారు. దేశంలో స్త్రీ విద్యకు అంకురార్పణ చేసిన వ్యక్తి జ్యోతి రావు పూలే అన్నారు. నేటి యువత వారిని స్ఫూర్తిగా తీసుకొని ముందుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో గుర్రపు రాజేందర్, మ్యాదరి సునీల్ కనకం తిరుపతి, పుల్ల ప్రతాప్, గురుకుంట్ల కిరణ్, పాముకుంట్ల చందర్, ఆరెపల్లి తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# మహాత్మా జ్యోతి రావు పూలే ఆశయాలను కొనసాగించాలి

రాయపర్తి,నవంబర్ 28(మేజర్ న్యూస్ సూర్య):మండల కేంద్రంలో అంబేద్కర్ సెంటర్ లో గురువారం ఎమ్మార్పీఎస్,ఎంఎస్పి ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిరావు పూలే 134వ వర్ధంతి ఘనంగా నిర్వహించారుఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి రైతుబంధు మాజీ మండల అధ్యక్షుడు ఆకుల సురేందర్ రావు, ఎంఎస్పి నాయకులతో కలిసి పూల మాల వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బహుజన మేధావి అంటరానితనం,కుల వ్యవస్థ నిర్మూలన, అణగారిన వర్గాల ప్రజలకు విద్యను అందించడంలో ఎంతో కృషి చేశారని కొనియాడారు. ఆయన ఆశయాలను కొనసాగించాలని అన్నారు. మహాత్మా జ్యోతిరావు పూలే ఆయన భార్య సావిత్రిబాయి పూలే భారతదేశంలో స్త్రీల విద్యకు మార్గదర్శకాలు ఎన్నో చేశారని అనగారిన వర్గాల ప్రజలకు విద్యను అందించడంలో ఎంతో ఎంతో కృషి చేశారు. స్రీలు విద్యలోనే కాకుండా రాజకీయాల్లో కూడా ముందుండాలని అన్నారు. భారతదేశంలో స్త్రీల విద్య విషయాలలో ఎన్నో స్కూలు కట్టించడం జరిగింది అని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యదర్శి ఎనగండుల శ్రవణ్, మాజీ ఎంపీటీసీ ఐత రాంచందర్,ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి జిల్లా కార్యదర్శి ఐత రాజు మాదిగ, ఎం ఎస్ పి మండల అధ్యక్షులు వశపాక కుమార్ మాదిగ, ఎం ఎస్ పి మండల కార్యదర్శి కే మహేందర్ మాదిగ, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు



కంతుల జంపి మాదిగ ఎమ్మార్పీఎస్ మండల ప్రధాన కార్యదర్శి గారె నరేష్ మాదిగ ,పిరని రాజు మాదిగ, అయిత రవి, తాటికాయల మహేష్, ప్రశాంత్, చందు మాదిగ, తదితరులు పాల్గొన్నారు

## సాయిబాబా దేవాలయంలో నిర్వహించిన ఉచిత కంటి పరీక్షల వైద్య శిబిరం




ఏటూరునాగారం, నవంబర్28( మేజర్ న్యూస్ సూర్య ): ఏటూరునాగారం లోని శ్రీ షిర్డీ సాయిబాబా దేవాలయం లో గురువారం చైర్మన్ పెండ్యాల ప్రభాకర్, కమిటీ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ఇట్టి వైద్య శిబిరంనకు హైదరాబాద్ లోని శంకర కంటి ఆసుపత్రి ఆప్తమాలిక్ డాక్టర్ లు మాలోతు రాహుల్,రిషాద్ లు విచ్చేసి రోగులకు పరీక్షలు నిర్వహించారు.ఓపి విభాగంలో 60 మందికి పరీక్షలు నిర్వహించగా,కంటి లోపాలు గల 17 మందిని కంటి ఆపరేషన్ నిమిత్తం ఉచిత బస్సును ఏర్పాటు చేసి,వసతులతో హైదరాబాద్ వారి ఆసుపత్రికి పంపించారు.ఇట్టి కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు కుమార స్వామి,ప్రధాన కార్యదర్శి బచ్చు సతీశ్, కోశాధికారి వెంకట్రావు, సహాయ కార్యదర్శి రమేష్,ఆలయ కమిటీ సభ్యులు లక్ష్మణ్, లలిత, స్వప్న, డాక్టర్ ల బృందం తదితరులు పాల్గొన్నారు.



# సిపిఎం పార్టీ జిల్లా మహాసభలను జయప్రదం చేయండి



## మండల కార్యదర్శి సోమ మల్లారెడ్డి

గోవిందరావుపేట, నవంబర్, 28 (మేజర్ న్యూస్ సూర్య): సిపిఎం పార్టీ మహాసభలను విజయవంతం చేయాలని పార్టీ మండల కార్యదర్శి సోమ మల్లారెడ్డి పిలుపునిచ్చారు. సిపిఎం పార్టీ జిల్లా మహాసభలు డిసెంబర్ 6,7 తేదీలలో ఏటూరు నాగారం మండల కేంద్రంలో నిర్వహించనున్నట్లు సిపిఎం పార్టీ మండల కార్యదర్శి సోమ మల్లారెడ్డి తెలిపారు. గురువారం సిపిఎం పార్టీ మండల కమిటీ సమావేశం అంబాల మురళి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా మల్లారెడ్డి హాజరై మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలపై బారాలు వేస్తూ కార్పొరేట్ సంస్థలకు ప్రతినిధులుగా పనిచేస్తున్నాయని ఆయన ధ్వజమెత్తారు. నిత్యవసర ధరలు ఆకాశాన్ని అంటాయని అన్నారు. సామాన్య ప్రజలు బ్రతకడమే భారంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. దేశంలో నిరుద్యోగం పేదరికం పెరుగుతుందని రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర రాక రైతులు అప్పుల పాలై ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని అన్నారు. ములుగు జిల్లాలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో రైతులు కూలీలు విద్యార్థులు యువజనలు మహిళలు నిరుద్యోగుల సమస్యల పరిష్కారం కోసం ఉద్యమించాల్సిన అవసరం ఉందని అందుకోసం ములుగు జిల్లా సిపిఎం పార్టీ మహాసభలు ఏటూరు నాగారం మండల కేంద్రంలో నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ మహాసభలకు సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ హాజరవుతున్నారని ఆయన అన్నారు. జిల్లా నలమూరు నుండి 400 మంది ప్రతినిధులు పాల్గొంటారని తెలిపారు. డిసెంబర్ ఆరవ తారీఖున భారీ బహిరంగ సభ ఉంటుందని పేర్కొన్నారు. ఈ మహాసభల విజయవంతానికి అన్ని వర్గాల ప్రజలు మద్దతు ఇవ్వాలని అదేవిధంగా ఆర్థిక హార్దిక సహాయ సహకారాలు అందించాలని కోరారు. ఈ సమావేశంలో మండల కమిటీ సభ్యులు గొంది రాజేష్, కడారి నాగరాజు, ఎస్డి అంజాద్ మంచాల కవిత, గుండు రామస్వామి, గుండు లేనిన్, కాప కోటేశ్వరరావు. సప్పిడి ఆది రెడ్డి, సదానందం, వంక నాగేష్, కొటె కృష్ణారావు, జి ఐలయ్య, సామ చంద్రారెడ్డి, ఖ్యాతం సూర్యనారాయణ, కందుల రాజేశ్వరి, ఎం రాజు తదితరులు పాల్గొన్నారు.

# అధిక సాంద్రత సాగుతో లాభాలు

## నాగపూర్ పత్తి పరిశోధన సంస్థ శాస్త్రవేత్త శంకర్ నారాయణ




గీసుగొండ నవంబర్ 28 మేజర్ న్యూస్(సూర్య) : అధిక సాంద్రత పత్తి సాగులో రైతులకు అధిక లాభాలు వస్తాయని నాగపూర్ పత్తి పరిశోధన సంస్థ శాస్త్రవేత్త శంకర్ నారాయణ అన్నారు. గురువారం పి.వి నరసింహారావు తెలంగాణ పశు వైద్య విశ్వవిద్యాలయం పరిధిలోని కృషి విజ్ఞాన కేంద్రం మామునూరు ఆధ్వర్యంలో కేంద్రీయ పత్తి పరిశోధనా సంస్థ సహాయంతో జాతీయ ఆహార భద్రత పథకంలో భాగంగా అధిక సాంద్రత పత్తి సాగు పైన ఎలుకుర్తి హవేలీ గ్రామం, గీసుకొండ మండలంలో శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి నాగపూర్ పత్తి పరిశోధన సంస్థ శాస్త్రవేత్త డాక్టర్ శంకర్ నారాయణ,డా. సుబ్రహ్మణ్యం, డా.పుటే, డా.సైని, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అనురాధ , ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం, వరంగల్ ఏరువాక కేంద్రం ప్రధాన శాస్త్రవేత్త డా. వీరన్న,కృషి విజ్ఞాన కేంద్ర ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ డా. రాజన్న ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. కృషి విజ్ఞాన కేంద్రం ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ డా.రాజన్న మాట్లాడుతూ రైతులు అదిక సాంద్రత పద్ధతిలో ప్రత్తి పంటను సాగు చేయడం వలన కూలీల ఖర్చు, పంట కాలం తగ్గుతుందని, ఎక్కువ దిగుబడి వస్తుందని తెలిపారు, యాంత్రీకరణ సాధ్యం అవుతుందని, రైతులు ఈ పద్ధతిలో ప్రత్తి సాగు చేయాలని సూచించారు.అనంతరం జిల్లా వ్యవసాయశాఖ అధికారి అనురాధ మాట్లాడుతూ అధిక సాంద్రతలో ప్రత్తి సాగు చేయడం వలన గులాబీ రంగు పురుగు ఉదృతి నుండి పంటను కాపాడుకొవచ్చని,దీని నివారణకు రైతులు సమగ్ర సస్య రక్షణ పద్ధతులు పాటించాలని తెలిపారు. రాబోయే సంవత్సరంలో ఎక్కువ మొత్తంలో ప్రదర్శన క్షేత్రాలను ఏర్పాటు చేయాలని కోరారు. తర్వాత ప్రధాన శాస్త్రవేత్త డా. వీరన్న మాట్లాడుతూ ప్రస్తుత దశలో ప్రత్తి పంటలో చేపట్ట వలసిన యాజమాన్య పద్ధతులు పాటించాలని,ఈ పద్ధతిలో పంట కాలం తక్కువగా ఉంటుందని, రైతులు ప్రత్తి పంటను తీసి ఇతర పంటను వేసుకోవడం వలన ఎక్కువ ఆదాయం పొందవచ్చని,పంట మార్పిడి అవుతుందని, ఎకరానికి మొక్కలు సంఖ్య పెరుగుతుందని, ఎరువులు,కూలీల ఖర్చు తక్కువగా అవుతుందని తెలిపారు. శాస్త్రవేత్త డా.సౌమ్య మాట్లాడుతూ గులాబీ రంగు పురుగు నివారించే పద్ధతులు, లింగాకర్షక బుట్టల పాత్ర, అదిక సాంద్రతలో సాగు చేయడం వలన గులాబీ పురుగు ఉదృతి నుండి పంటను కాపాడుకోవచ్చని సూచించారు. శాస్త్రవేత్తల బృందం రైతులు అడిగన ప్రశ్నలకు శాస్త్రీయ సలహాలను సమాధానాలు అందించారు. రైతు తిరుపతి ఈ పద్ధతిలో ప్రత్తి సాగు చేయడం వలన అధికంగా దిగుబడి వచ్చిందని సంతోషం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ,జాతీయ ఆహార భద్రతా కన్సల్టెంట్ సారంగం, గీసుగొండ ఏ.ఓ హరి ప్రసాసాద్,వేద విత్తన సంస్థ, రీజినల్ మేనేజర్ నర్సింగ్ రావు,మనోజ్,సేల్స్ ఆఫీసర్ లింగమూర్తి, కేవీకే యంగ్ ప్రొఫెషనల్ హర్ష రెడ్డి, సాయి చంద్, సుస్రుత్ రైతులు పాల్గొన్నారు.

# తాను మరణిస్తూ... ఇద్దరి అంధులకు చూపు

### నేత్ర వైద్య విద్యకు తోడ్పాటు

### రూపిరెడ్డిపల్లి లో ఎనబై ఏళ్ల వృద్ధుడి అవయవదానం

రేగొండ, నవంబర్28(మేజర్ న్యూస్ సూర్య) : తాను మరణిస్తూ ఇద్దరి అంధులకు చూపునిచ్చాడు ఓ వృద్ధుడు. అంతేకాకుండా వైద్య విద్యకు తన శరీరాన్ని దానం చేసి తోడ్పాటు అయ్యాడు. వివరాల్లోకి వెళితే జయశంకర్ భూపాలపల్లి జిల్లా రేగొండ మండలం రూపిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన పల్నాటి శంకరయ్య ( 80 ) అనారోగ్యంతో మృతి చెందాడు. మృతుని కుమారులు రాజేందర్, మార్కండేయ, శ్రీనివాస్, కూతురు అరుణ నేత్రదానం చేసేందుకు ముందుకు రావడంతో తెలంగాణ నేత్ర శరీర దాతల అసోసియేషన్ ఉమ్మడి వరంగల్ అధ్యక్షులు మల్లారెడ్డి ఆధ్వర్యంలో వరంగల్ ప్రాంతీయ నేత్ర వైద్యశాల సిబ్బంది ఎల్వీ ప్రసాద్, నేత్ర సేకరణ నిపుణులు నరేందర్ మృతుని నేత్రాలు






సేకరించారు. అనంతరం నేత్రదానం చేసినట్టు సర్టిఫికెట్ ను మృతుని కుటుంబ సభ్యులకు అందజేశారు. సామాజిక బాధ్యత, సేవా దృక్పథంతో నేత్రదానం, వైద్య విద్యకు తోడ్పాటు అందించిన మృతుని కుటుంబ సభ్యులకు అసోసియేషన్ వారు, వైద్యులు కృతజ్ఞతలు తెలిపారు. నేత్రదానం మహాదానం, అందరం నేత్రదానంపై అవగాహన కలిగి ఉండి, సామాజిక బాధ్యతగా భావించి నేత్రదానం చేద్దామని అసోసియేషన్ అధ్యక్షులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మృతుని బంధుమిత్రులు రమేష్, మల్లిక్, పల్నాటి శ్రీనివాస్, కొండ స్వామి తదితరులు పాల్గొన్నారు.





## సర్వేను విజయవంతం చేయాలి

చిట్యాల, నవంబర్ 28 మేజర్ న్యూస్: డిసెంబరు 4న జరిగే న్యాస్ పరాక్ రాష్ట్రీయ సర్వేక్షన్ 2024 సర్వేను విజయవంతం చేయాలని న్యాస్ జిల్లా లెవెల్ కోఆర్డినేటర్ ఎస్. రమేష్, జిల్లా అకాడమీక్ కో-ఆర్డినేటర్ కె లక్షణ్ కోరారు. గురువారం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చిట్యాల, మొగుళ్లపల్లి, రేగొండ, గోరి కొత్తపల్లి, టేకుమట్ల మండలాలకు చెందిన సూపర్ వైజర్లు, ఫీల్ ఇన్వెస్టిగేటర్లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కె లక్షణ్ మాట్లాడుతూ సర్వే సందర్భంగా విద్యార్థులు వంద శాతం పాఠశాలలకు హాజరయ్యేలా సంబంధిత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు చర్యలు తీసుకోవాలన్నారు. ఓఎంఆర్ సీట్లలో జాగ్రత్తగా బబ్లింగ్ చేయించాలని సూచించారు. ఆయా మండలాల్లో ఎంపికైన పాఠశాలల్లో సర్వే విజయవంతం చేయడంలో ఫీల్ ఇన్వెస్టిగేటర్ల పాత్ర కీలకమన్నారు. ఎంఈవో కోడెపాక రఘుపతి మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా 3, 6, 9 తరగతుల విద్యార్థుల విద్యా సామర్థ్యాలను తెలుసుకునేందుకు న్యాస్ పరాక్ పరీక్ష నిర్వహిస్తున్న ట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్పీ రతన్ సింగ్, ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు శ్రీరాం రఘుపతి తదితరులు పాల్గొన్నారు.

## ఏబీవీపి ఆధ్వర్యంలో సీఎం దిష్టిబొమ్మ దహనం



చిట్యాల, నవంబర్ 28 మేజర్ న్యూస్: రాష్ట్రంలోని ప్రభుత్వ గృహాలు, గురుకులాలలో ఫుడ్ పాయిజన్ తో విద్యార్థి మృతి చెంద డంపై నిరసిస్తూ గురువారం మండల కేంద్రంలో ఏబీవీపీ ఆధ్వర్యంలో ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ ను దహనం చేశారు. ఈ సందర్భంగా ఏ బీవీపీ టౌన్ అధ్యక్షులు బుర్ర అభిజ్ఞ గౌడ్ మాట్లాడుతూ ప్రభుత్వ వసతి గృహాలలో అధికారుల పర్యవేక్షణ లోపం, నిర్లక్ష్యం వలన ఫుడ్ పాయిజన్ కారణంగా విద్యార్థులు అస్వస్థకు గురవుతున్నారని, చెప్పారు. ఫుడ్ పాయిజన్ వల్ల విద్యార్థి మృతి చెందడం బాధాకరమన్నారు. విద్యార్థుల పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి అన్ని ప్రభుత్వ వసతి గృహాలు, గురుకులాలలో నాణ్యమైన భోజనం అందించాలని డిమాండ్ చేశారు. విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బుర్ర అవినాష్, అజయ్, రోహిత్, హరికుమార్, అజయ్, శివ, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## సర్వే నమోదు ప్రక్రియను పరిశీలించిన అధికారులు



గణపురం,(రూరల్) నవంబర్ 28 మేజర్ న్యూస్ సూర్య: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కుల గల సర్వే ప్రక్రియను గురువారం తహసిల్దార్ మధురకవి సత్యనారాయణ స్వామి, ఎంపీడీవో ఎల్ భాస్కర్ ఎంఈఓ ఊరుగొండ ఉప్పలయ్య లు పరిశీలించారు.ఈ తహశీల్దార్ కార్యాలయం లో ఏర్పాటు చేసిన (05) కంప్యూటర్లలో నమోదు చేస్తున్న సర్వే వివరాలు ఆన్ లైన్ ప్రక్రియను అడిగి తెలుసుకున్నారు. క ఎలాంటి పొరపాట్లు లేకుండా తప్పులు లేకుండా వివరాలను నమోదు చేయాలని డాటా ఎంట్రీ ఆపరేటర్లను ఆదేశించారు. సర్వేను ఆన్ లైన్ నమోదు త్వరితగతిన వేగవంతంగా పూర్తి చేయాలని ఈ సందర్భంగా అన్నారు.

## మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు



చెన్నారావుపేట నవంబర్ 28 (సూర్య మేజర్ న్యూస్): మృతుడి కుటుంబాన్ని కాంగ్రెస్ నాయకులు గురువారం పరామర్శించారు. చెన్నారావుపేట మండల కేంద్రానికి చెందిన నన్నె బోయిన బిక్షపతి ఇటీవల అనారోగ్యంతో మృతిచెందాడు. గురువారం అతని దశదినకర్మ కార్యక్రమానికి హాజరై ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు భూక్య గోపాల్ నాయక్, జిల్లా కార్యదర్శి మొగిలి వెంకట్ రెడ్డి, మాజీ ఎంపీపీ కేతిడి వీరారెడ్డి, కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు నన్నెబోయిన రమేష్ యాదవ్, కుమారస్వామి, నెక్కొండ బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మంద యాకయ్య గౌడ్, మండల ప్రధాన కార్యదర్శి మంచాల సదయ్య, కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ సిద్ధన రమేష్, యూత్ అధ్యక్షులు బండి హరీష్, బొంత శ్రీనివాస్, పెరుమాండ్ల మల్లారెడ్డి, బాదావత్ బాలు నాయక్, తదితరులు ఉన్నారు.

## ఓపెన్ స్కూల్లో పది, ఇంటర్ ప్రవేశాలకు ప్రత్యేక గడువు

గణపురం,నవంబర్ 28 మేజర్ న్యూస్ సూర్య: తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పదవ తరగతి,ఇంటర్ మీడియట్ కోర్సుల్లో 2024-25 విద్యా సంవత్సరంలో అడ్మిషన్ పొందేందుకు ప్రభుత్వం డిసెంబర్ 11 వరకు దరఖాస్తు చేసుకునేందుకు అవకాశం కల్పించినట్లు మండల కేంద్రంలోని శాంతినికేతన్ ఉన్నత పాఠశాల ఓపెన్ స్కూల్ కోఆర్డినేటర్ పసునూటి రవి తెలిపారు.అర్హులైన ఆసక్తిగల అభ్యాసకులు తెలంగాణ ఓపెన్ స్కూల్ వెబ్సైట్ ద్వారా ఆన్లైన్ దరఖాస్తు చేసుకుని సంబంధిత పత్రాలను పాఠశాలలో అందజేయాలని వారు సూచించారు ఇంటర్మీడియట్ ఒకే సంవత్సరంలో పూర్తి చేసుకునేందుకు అవకాశం ఉందని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.పూర్తి వివరాలకు 9949568522 సంప్రదించవచ్చునని కోఆర్డినేటర్ తెలిపారు.

## రైతు పండుగ మహాసభను జయప్రదం చేయాలి

### మార్కెట్ చైర్ పర్సన్ జూలుకుంట్ల లావణ్య శిరీష్ రెడ్డి



స్టేషన్ ఘనపూర్,నవంబర్ 28,మేజర్ న్యూస్(సూర్య): రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన విజయోత్సవాలలో బాగంగా మహబూబ్ నగర్ జిల్లాలోని అమిస్తాపూర్ లో ఈ నెల 28,29,30 తేదీలలో నిర్వహించే రైతు పండుగ,అలాగే మహాసభలో రైతులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని మార్కెట్ చైర్ పర్సన్ జూలుకుంట్ల లావణ్య శిరీష్ రెడ్డి గురువారం కోరారు. జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్ డివిజన్ కేంద్ర పరిధిలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో ఏర్పాటు చేసిన పాలక మండలి సమావేశంలో ఆమె మాట్లాడారు. రైతుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలన్ని అమలు పరిచేదిశగా అడుగులు వేస్తుందన్నారు.ఈ సమావేశంలో వైస్ చైరెమెన్ నూకల ఐలయ్య,మార్కెట్ డైరెక్టర్లు,మార్కెట్ సెక్రెటరీ జన్ను భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# ఈ నెల 30న జరిగే రైతు పండుగకు

# రైతులు తరలి రావాలి




### జిల్లా వ్యవసాయ అధికారి అనురాధ

గీసుగొండ నవంబర్ 28 మేజర్ న్యూస్ (సూర్య) ఈనెల 30న మహబూబ్ నగర్ లో జరిగే రైతు పండుగకు రైతులు పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని జిల్లా వ్యవసాయ అధికారి అనురాధ తెలిపారు. గురువారం మండలం లోని మచ్చాపూర్ గ్రామ వ్యవసాయ క్షేత్రాలను జిల్లా వ్యవసాయ అధికారి అనురాధ సందర్శించారు.ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం పూర్తయిన సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఈనెల 28, 29 30 తేదీలలో రైతుల పండుగ ( మన పండుగ తెలంగాణ పండుగ) జరుపుతుందని జిల్లా వ్యవసాయ అధికారి అనురాధ తెలిపారు.30వ తేదీన మహబూబ్ నగర్ జిల్లా అమిస్తాపూర్ లో జరగనున్న రైతు పండుగ మహాసభకు రైతులు హాజరై ప్రభుత్వం చేసిన రుణమాఫీ, వరి ధాన్యానికి మద్దతు ధర పై 500 బోనస్ ప్రకటించి సందర్భంగా ప్రభుత్వానికి మద్దతు తెలిపారని కోరారు.ఈ కార్యక్రమానికి హాజరైన యాకయ్య, లక్ష్మణ్ నాయక్ ఇతర రైతులు ఏక మొత్తంలో రుణమాఫీ అయినందుకు తమ సంతోషం వ్యక్తం చేస్తూ ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపినట్లు ఆమె పేర్కొన్నారు. ప్రభుత్వం సన్న వడ్లు కొనుగోలు చేస్తూ కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరకు అదనంగా 500 రూపాయలు బోనస్ అందజేస్తున్న సందర్భంగా సంతోషాన్ని వ్యక్తం చేశారని తెలిపారు.

కార్యక్రమంలో జాతీయ ఆహార భద్రత మిషన్ కోఆర్డినేటర్ సారంగం స్థానిక మండల వ్యవసాయ అధికారి హరి ప్రసాద్ బాబు,గీసుకొండ వ్యవసాయ విస్తరణ అధికారి రజిని, ఎలుకుర్తి వ్యవసాయ విస్తరణ అధికారి స్మితగ్, రైతులు పాల్గొన్నారు.ఈ రైతు పండుగ కార్యక్రమం విశ్వనాథంపురం, శాయంపేట,మొగిలిచర్ల రైతు వేదికలో ఏ.ఈ.ఓలు అఖిల, కావ్య, సంపత్ ఆధ్వర్యంలో రైతుపండుగా నిర్వహించినట్లు ఏవో తెలిపారు.

## ఘనంగా సాంఘీక శాస్త్ర కృత్యమేళ



స్టేషన్ ఘనపూర్, నవంబర్ 28,మేజర్ న్యూస్(సూర్య): జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్ మండలం శివునిపల్లి గ్రామంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో సాంఘీక శాస్త్ర కృత్యమేళ గురువారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా సోషల్ సబ్జెక్టు ఉపాధ్యాయులు కృష్ణవేణి, రజని,ఇ. రమేష్ ల ఆధ్వర్యంలో చేసిన కృత్యమేళాలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారని ప్రధానోపాధ్యాయుడు కుసుమ రమేష్ తెలిపారు. పెద్ద ఎత్తున నిర్వహించిన కృత్యమేళాలో 52 కృత్యాలు ప్రదర్శించారని వాటిలో ఆదిమానవుల వాడిన వస్తువు నుండి సూర్య కుటుంబం, రాకెట్లు, కంప్యూటర్లు, పర్యావరణం, కాలుష్యం, ఈవీఎం, నీటిపారుదల ప్రాజెక్టులు తదితర అంశాలు ప్రదర్శించడం జరిగిందని పేర్కొన్నారు. చదవడంతో పాటు కృత్యాల ద్వారా పాఠ్యాంశాలు సులభంగా అర్థం చేసుకోవచ్చన్నారు. విద్యార్థుల్లో విజ్ఞానం పెంచడానికి కృత్యాధార బోధన కీలకమన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు ప్రవీణ్ కుమార్, శ్రీనాథ్, శ్రీని కాంత్, కృష్ణవేణి, ఈ రమేష్, రజని, యాదగిరి, వసంతకుమారి, శ్రీదేవి, ఫకీర్ దాస్, లక్ష్మీ ప్రసాద్, రాధాకృష్ణ, శర్మ, సర్వర్ భాష, నలినీ బాయ్, జ్యోతి జానకి, ఉమారాణి తదితరులు పాల్గొన్నారు.



## సర్వే వివరాలు పకడ్బందీగా నమోదు చేయాలి

### జెడ్పి సీఈఓ రాంరెడ్డి



నెక్కొండ నవంబర్ 28: నెక్కొండ మండలంలో సామాజిక ఆర్థిక కుల గలన సర్వే నమోదు వివరాలను గురువారం వరంగల్ జడ్పీ సీఈఓ రాంరెడ్డి పరిశీలించారు. నెక్కొండ మండల పరిషత్ కార్యాలయం, గ్రామపంచాయతీ ,ఆదర్శ పాఠశాలలో సర్వే నమోదు తీరుతెన్నులను సమగ్రంగా తనిఖీ చేశారు. డాటా ఎంట్రీలో తప్పులు దొర్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. డాటా నమోదు పై సిబ్బందికి పలు సూచనలు చేశారు. జెడ్పి సీఈఓ వెంట ఎంపీడీవో ప్రవీణ్ కుమార్ తదితరులు ఉన్నారు.

# తొలి బహుజన రాజ్య నిర్మాత సర్దార్ సర్వాయి పాపన్న

## ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి

## నెక్కొండలో ఘనంగా సర్వాయి పాపన్న విగ్రహావిష్కరణ

నెక్కొండ,నవంబర్ 28 : సర్దార్ సర్వాయి పాపన్న తొలి బహుజన రాజ్యాన్ని స్థాపించిన పోరాట వీరుడని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు. నెక్కొండ మండల కేంద్రంలో గురువారం గౌడ సంఘం ఆధ్వ ర్యంలో ఏర్పాటుచేసిన సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహాన్ని ఆవిష్కరించి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దొంతి మాట్లాడుతూ బానిసత్వాన్ని ధిక్కరించి దళిత బహు జనులను రాజ్యాధికారం వైపు నడిపిన తొలి బహు జన రాజుగా పాపన్న చరిత్ర సృష్టించారని అన్నారు. తన తల్లి పేరు పెట్టుకుని సర్వా యి పాపన్నగా ప్రసిద్ధి చెందారన్నారు. సమాజంలో పాతుకుపోయిన బలమైన ఫ్యూడల్ శక్తుల కోట గోడలను కొల్లగొట్టిన యోధుడు పాపన్న అని కీర్తించారు. శత్రువులకు చిక్కకుండా కోటల నిర్మాణం ద్వారా తన రాజ్యాన్ని ఏర్పాటు చేసుకొని దానిని విస్తరించడం కోసం అహ ర్నిశలు శ్రమించిన యోధుడన్నారు. పాపన్న స్ఫూర్తితో బహుజనులు రాజ్యాధికారం కోసం ముందుకు సాగాలన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వ చ్చిన వెంటనే అందెశ్రీ రాసిన రాష్ట్ర గీతంలో వీరుల చరిత్రను భావితరాలకు అందించాలనే ఉద్దేశంతో రా ష్ట్ర గీతంలో వీరుల చరిత్రను పెట్టామన్నారు. నిర్మాణాత్మకంగా పోరాడితే





కఠినతరమైన లక్ష్యాలను కూడా సులభంగా ఛేదించవచ్చని సర్దార్ పాపన్న నిరూపించారన్నారు. కిలాశాపూర్ నుండి గోల్కొండ వరకు తనదైన శైలిలో అనేక కోటలను నిర్మిస్తూ రాజ్యాన్ని విస్తరించాలని శతాబ్దాల క్రితమే చేసి చూపించారని గుర్తు చేశారు. దళిత బహుజనులనే తన సైన్యంగా మార్చుకొని ఆనాటి ప్రభువులను మట్టికరిపించిన చరిత్ర పాపన్నదేనన్నారు.బహుజన రా జ్యాధికారం ఓటు బ్యాంక్ ద్వారా సాదించాలనేది పాపన్న లక్ష్యంగా పెట్టుకొని పోరాటం చేశారన్నారు. విగ్రహావిష్కరణకు ముందు గౌడ సంఘం సభ్యులు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విగ్రహ దాతలు పుట్టపాక యాదగిరి, కారింగుల సురేష్, మేడగోని వెంకటేశ్వర్లు, గౌడ సంఘం జిల్లా నాయకులు ప్రెస్ క్లబ్ గౌరవాధ్యక్షులు గిరగాని శ్రీనివాస్ గౌడ్ ,టీపీసీసీ సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి, సొసైటీ చైర్మన్ మారం గ్రామం,మార్కెట్ చైర్మన్ హరీష్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు కొమ్ము రమేశ్ యాదవ్, సొసైటీ మాజీ చైర్మన్ కొమ్మారెడ్డి రవీందర్ రెడ్డి, విగ్రహ ఏర్పాటు కమిటి సభ్యులు తాళ్లపల్లి చెన్నకేశవులు, కక్కెర్ల నాగయ్య, గిరగాని శ్రీనివాస్, పలుసం పూర్ణచందర్, కారింగుల సురేష్, గడ్డం శ్రీనివాస్, గౌడ సంఘం నాయకులు దొనికన రాజేందర్, సారంగ పాణి, గడ్డం వెంకన్న అనందం, కొయ్యడ శ్రీనివాస్ ,కొంకాల అయిలయ్య, సతీష్ వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.



## సామాజిక విప్లవ చైతన్య స్ఫూర్తి జ్యోతిబాపూలే

### నెక్కొండలో ఘనంగా మహాత్మ జ్యోతిబాపూలే వర్ధంతి



నెక్కొండ నవంబర్ 28: నెక్కొండ మండల కేంద్రంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భవనంలో మహాత్మ జ్యోతిరావు పూలే 134వ వర్ధంతి కార్యక్రమం ఘనంగా సాగింది. జ్యోతిబాపూలే చిత్రపటానికి వర్గాల నాయకులు పూలమాలవేసి ఘనంగా నివాలర్పించడం జరిగింది,ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అంబేద్కర్ యువజన సంఘం జిల్లా అధ్య క్షులు మాంకాల యాదగిరి హాజరై మాట్లాడుతూ మహాత్మ జ్యోతిరావు పూలే బాల్యంలో అనుభవించిన ఇబ్బందుల నుండి తనకు తాను బయటపడి ఇతరులకు స్ఫూర్తిగా నిలిచాడ న్నారు. అణగారిన వర్గాలలో కుల నిర్మూలన దృక్పథాన్ని బోధించి అగ్రకుల వర్గానికి వ్యతిరేకంగా అట్టడుగు వర్గాలను సామాజిక విప్లవం దిశగా మేల్కొల్పిన తొలి సామాజిక విప్లవ చైతన్య స్ఫూర్తి మహాత్మ జ్యోతిరావు పూలే అని కొనియాడారు.ఈ దేశంలో స్త్రీ విద్యకు అంకురార్పణ చేసిన పూలే, మొదటిసారిగా స్త్రీలకు పాఠశాల నెలకొల్పి తన భార్య అయిన సావిత్రి పూలేను దేశంలో మొట్ట మొదటి ఉపాధ్యాయురాలుగా తీర్చిదిద్దాడన్నారు. కరడుగట్టిన కుల వ్యవస్థ నిర్మూలనకు జీవితమంతా పరితపించినాడన్నారు మహాత్మ జ్యోతిబాపూలే ని ఆదర్శంగా తీసుకొని సమాజాన్ని, మహిళలను చైతన్యం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.సామాజిక, రాజకీయ,ఆర్థిక అభివృద్ధితో పాటు కులవివక్షత వ్యతిరేకంగా పోరాటం చేయాలన్నారు, ఈ కార్యక్రమంలో ఏపిఎం బి శ్రీనివాస్, భారతి మండల మహిళా సమైక్య సంఘం అధ్యక్షురాలు మార్త లావణ్య, అంబేద్కర్ యువజన సంఘం జిల్లా ఉపాధ్యక్షులు మాదారపు మాణిక్యం, సీసీలు శారద, వెంకటయ్య, ఏకాంబరం, ఎస్ ఎన్ లావణ్య, శ్వేత, అరుణ,శ్రీలేఖ,సుభాషిణి, శోభ, వాణి ,శారద, గ్యార శ్యామ్ ,ఉపేందర్,ఈ శ్రీనివాస్,రాధిక, సుజాత,అనుష, సూర్య,జొన్నల స్వప్న, శ్రీను పాల్గొన్నారు



## ధర్మ పరిరక్షణకు ప్రతి ఒక్కరు పాటుపడాలి

జఫర్ గడ్, నవంబర్ 28 మేజర్ న్యూస్ సూర్య: ధర్మపరిరక్షణ కోసం ప్రతి ఒక్క రూ పాటుపడాలని ఆ దిశగా అందరూ చేయి చేయి కలిపినప్పుడే సాధ్యం ధర్మ పరిరక్షణ అవుతుందని ధర్మ జాగరణ జిల్లా సంయోజక్ సత్యనారాయణ వివరిం చారు. సనాతన ధర్మ పరిరక్షణ కార్యక్ర మంలో భాగంగా నిర్వహిస్తున్న హిందూ చైతన్య రథయాత్ర గురువారం సాయం త్రం మండల కేంద్రంలోని జఫర్ గడ్ రామాలయంకు చేరుకుంది.ఈ సందర్భం గా మహిళలు మంగళహారతులతో స్వా గతం పలికారు.అనంతరం సత్యనారాయ ణ మాట్లాడుచూ సనాతన ధర్మ పరి రక్షణలో ప్రతి వ్యక్తి నడుంకట్టినప్పుడే దేశంలో శాంతి-సౌభాగ్యం వెల్లివిరుస్తుంద న్నారు. గతంలో ధర్మం నాలుగు పాదాల మీద నడించిందని పుస్తకంలో మనం దరం చదువుకున్నామని, అలాంటి ధర్మం మళ్లీ నేటి సమాజంలో రావాలన్నారు. పురవీధుల గుండా నిర్వహించిన ఈ రథ యాత్రకు విశేషమైన ఆదరణ లభించింది. ఈ కార్యక్రమంలో అంచూరి కమల, దాం శెట్టిశ్రావ్య, గందె సోమన్న,బోనగిరి శ్రవణ్ కుమార్ ,బెలిదె హరిశంకర్ , బజ్జూరి నాగమ్మ,అంచూరి ధనలక్ష్మీ,ఇమ్మడి భద్ర య్య, పాలకుర్తి సరోజన ,గందె సమత, ఇమ్మడి మాధవి పాల్గొన్నారు.

## డబల్ బెడ్ రూమ్ బాధితులను పరామర్శించిన డీ.ఎస్.పి పార్టీ జిల్లా ప్రెసిడెంట్ రవీందర్



భూపాలపల్లి రూరల్ నవంబర్ 28 మేజర్ న్యూస్ సూర్య:స్థానిక డబుల్ బెడ్ రూమ్ బాధితులను డిఎస్పి పార్టీ జిల్లా ప్రెసిడెంట్ కొత్తూరు రవీందర్ గురువారం పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత రెండు సంవత్సరాల క్రితం బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో డబుల్ బెడ్ రూమ్ ఇల్లు నిర్మించారని అప్పటి మంత్రి కేటీఆర్ ,కలెక్టర్ భావేష్ మిశ్రా, ఎమ్మెల్యే రమణారెడ్డి ఆధ్వర్యంలో 392 మందికి బ్లాకులు హౌస్ నెంబర్లు ఎలాట్ చేసి ప్రొసీడింగ్స్ ఇచ్చినట్లు ఇచ్చి మరల వెనక్కి తీసుకోవడం జరిగిందని ఆరోపించారు. ప్రొసీడింగ్లు కేవలం ఫోటోలకు ఫోజులిచ్చి ప్రజల నుండి వెనక్కి తీసుకోవడం చాలా దారుణమని, ఆ సమయంలో మీటింగ్ లు, ఎలక్షన్ ను దృష్టిలో పెట్టుకొని ప్రజల మద్దతు గురించి ప్రొసీడింగ్లు ఇచ్చినట్లే ఇచ్చి వెనక్కి తీసుకోవడం విడ్డూరం ఉందని అన్నారు. గతంలో చాలాసార్లు డబల్ బెడ్ రూములు ఇండ్లు పేద ప్రజలకు కేటాయించాలని చాలాసార్లు నిరసనలు ధర్నాలు రాస్తారోకులు నిర్వహించామని ఇప్పటి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అతి త్వరలో డబుల్ బెడ్ రూమ్ ఇల్లు పేదలకు కేటాయిస్తామని మాయ మాటలు చెప్పుకుంటూ పబ్బం గడుపుతున్నారని ఆయన ఆరోపించారు. వెంటనే ఎమ్మెల్యే పేద ప్రజలకు డబల్ బెడ్ రూమ్ ఇండ్లు కేటాయించాలన లేనియెడలో రానున్న స్థానిక కౌన్సిలర్ ఎలక్షన్లో ప్రజలు కచ్చితంగా కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్తారని ఆయన అన్నారు. నిర్మించిన డబల్ బెడ్ రూమ్ ఇండ్లు అసాంఘిక కార్యక్రమాలకు అడ్డాగా మారిందని, ఇళ్లకు ఉన్న తలుపులు ప్లంబింగ్ సామాన్ల కొందరు దొంగలిస్తున్నారని ఆయన ఆరోపించారు. ఇప్పటికైనా ప్రభుత్వం డబల్ బెడ్ రూమ్ ఇండ్లు పేద ప్రజలకు కేటాయించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ధర్మ సమాజ పార్టీ నాయకులు దశరథం ప్రసాద్ ,రవి ,డబల్ బెడ్ రూమ్ ఇండ్ల లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రులలో మెరుగైన వసతులు కల్పించాలి

## కందాల రంగయ్య పి వై ఎల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి



బయ్యారం నవంబర్ 28 మేజర్ న్యూస్ (సూర్య):ప్రభుత్వ ఆసుపత్రిలో మెరుగైన వసతులు కల్పించాలని ప్రభుత్వ ఆసుపత్రులను బలోపేతం చేయాలని%ళూ% జిల్లా కార్యదర్శి కందాల రంగయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రభుత్వ ఆసుపత్రిలో వసతులపై సర్వేలో భాగంగా బయ్యారం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి సర్వే నిర్వహించడం జరిగింది. ఈ సర్వేలో భాగంగా బయ్యారం ప్రభుత్వ ఆసుపత్రిలో ఖాళీగా ఉన్న ఏఎన్ఎం పోస్టులు భర్తీ చేయాలని రెండవ డాక్టర్ పోస్టులు భర్తీ చేయాలని ప్రభుత్వాన్ని కోరారు అలానే బయ్యారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఏజెన్సీ ప్రాంతానికి ఆనుకొని ఉన్నందున ఇక్కడ గిరిజన గిరిజనేతర ప్రజలు బడుగు బలహీన వర్గాలు పేద ప్రజలు నివసిస్తున్న ప్రాంతం వీరు అనారోగ్య ఆరోగ్యానికి పాలై ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకే వస్తున్న పరిస్థితి ఇక్కడ ఏఎన్ఎం లేక రెండవ డాక్టర్ లేక సరైన వసతులు లేక చాలా ఇబ్బంది పడుతూ ప్రజలు ప్రైవేట్ హాస్పిటల్ వైపు చూస్తున్నారు దీన్ని ఆసరాగా చేసుకుని ప్రైవేట్ హాస్పిటల్స్ టెస్టుల పేరుతో ప్రజలను దోపిడీ చేస్తున్నారని అన్నారు. కనుక ఈ ప్రభుత్వం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని బలోపేతం చేసి మెరుగైన వైద్యం పేద ప్రజలకు అందించాలని జిల్లా కేంద్రంలోని ఆసుపత్రిని సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి గా మార్చాలని టెస్టులు స్కానింగ్ లు అందుబాటులో ఉంచాలని ఆధునిక యంత్రాలతో పాటు డాక్టర్లను వైద్య సిబ్బందిని నియమించి పేద ప్రజలకు వైద్యం అందుబాటులోకి తేవాలని ఈ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు జిల్లాలోని అన్ని ఆసుపత్రిలో ఖాళీగా ఉన్న డాక్టర్స్ నర్స్ ల్యాబ్ టెక్నీషియన్ పోస్టును భర్తీ చేయాలి హాస్పిటల్లో అన్ని రకాల వైద్య పరికరాలు సౌకర్యాలు అందుబాటులో ఉంచాలి. అన్ని రకాల మందులు అందుబాటులో ఉండాలి జిల్లా హాస్పటల్ ని ఆధునిక వైద్య పరికరాలతో సూపర్ స్పెషాలిటీలతో వైద్య సేవలు అందించాలి ప్రాథమిక ఏరియా హాస్పిటల్ లో వైద్య సౌకర్యాలు మెరుగుపరచాలి ప్రభుత్వ ఆసుపత్రిలో మౌలిక వసతులు కల్పించాలి డాక్టర్లు నర్సులకు రక్షణ కల్పించాలి ప్రైవేట్ కార్పొరేట్ హాస్పిటల్లో ఫీజుల దోపిడీ అరికట్టాలి టెస్టులు మందుల పేరుతో ఇస్తారాజ్యంగా ఫీజులు అసలు వసూళ్లను నియంత్రించాలిటెస్టుల ధరల సూచీని బోర్డుపై ప్రకటించాలి అనవసరమైన ఆపరేషన్లను టెస్టులను చేయడాన్ని నియంత్రించాలి మెడికల్ మాఫియాను అరికట్టాలి పేషెంట్లను ప్రైవేట్ కార్పొరేట్ హాస్పిటలకు తరలించే పీఆర్వో సిస్టం అరికట్టాలి ప్రైవేట్ డయాగ్నొస్టిక్ సెంటర్ ను ప్రభుత్వం నియంత్రణ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐఎంఎల్- మాస్ లైన్ బయ్యారం మండల కార్యదర్శి బిల్ల కంటి సూర్యం పి వై ఎల్ నాయకులు బత్తుల ధనుంజయ, శ్రీను, కృష్ణ నారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గుండెపోటుతో ఆర్మీ జవాన్ మృతి



డోర్నకల్ నవంబర్ 28: మేజర్ న్యూస్ (సూర్య)మహబూబాబాద్ జిల్లా డోర్నకల్ మున్సిపాలిటీ పరిధిలోని గోల్లబజార్ కు చెందిన కోదిరిపాక.సతీష్ గత 11 సంవత్సరాలుగా ఆర్మీ జవాన్ గా విధులు నిర్వహిస్తున్నాడు. బుధవారం రాత్రి హఠాత్తుగా గుండెపోటు రావడంతో పశ్చిమ బెంగాల్ లోని ఆర్మీ క్యాంపు లో మృతి చెందారు.

# యూనియన్ బ్యాంక్ లో ఆధార్ సెంటర్



మరిపెడ,నవంబర్ 28,మేజర్ న్యూస్(సూర్య):మరిపెడ యూనియన్ బ్యాంక్ లో ఆధార్ సెంటర్ ఏర్పాటు చేసినట్లు,ఆధార్ సేవలు మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మరిపెడ బ్యాంకు మేనేజర్ అలెగ్జాండర్ తెలిపారు. సోమవారం యూనియన్ బ్యాంక్ లో ఏర్పాటు చేసిన ఆధార్ సెంటర్ ను పరిశీలించి ఆయన మాట్లాడుతూ కొత్త ఆధార్ కార్డు కోసం నమోదు చేయడానికి ఇప్పటికే ఉన్న ఆధార్ డేటాను అప్డేట్ చేయడానికి ప్రజలను సులభతరం చేయడానికి ఉపయోగపడుతుందన్నారు. యూనియన్ బ్యాంక్ ఆధార్ కేంద్రాలు పౌరులు కొత్త ఆధార్ కోసం నమోదు చేసుకోవడంలో సహాయపడతాయన్నారు. ఈమెయిల్ ఐడీ,మొబైల్ నంబర్,చిరునామా,పుట్టిన తేదీ,ఇంటిపేరు మార్పు, ఫొటో,వెలి వంటి బయోమెట్రిక్ నవీకరణ వంటి ప్రస్తుత ఆధార్ డేటాను నవీకరించడం వంటి సేవలను కూడా అందిస్తాయన్నారు. ఐదు మరియు పదిహేను సంవత్సరాల మధ్య పిల్లలకు తప్పనిసరి బయోమెట్రిక్లను అప్డేట్ చేయనున్నట్లు తెలిపారు.వివరాలకు సెల్ నెంబర్ 77807 37122 సంప్రదించాలని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆధార్ ఆపరేటర్ స్రవంతి

# జ్యోతిరావు పూలేకి భారతరత్న ప్రకటించాలి





## 134వ వర్ధంతి సందర్భంగా బీసీ హక్కుల సాధన సమితి, దళిత హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో ఘన నివాళి

మహబూబాబాద్ టౌన్,నవంబర్ 28, మేజర్ న్యూస్(సూర్య):మహాత్మ జ్యోతిరావు పూలే 134 వర్ధంతి సందర్భంగా బీసీ హక్కుల సాధన సమితి మరియు దళిత హక్కుల పోరాట సమితి నా ఆధ్వర్యంలో ఘన నివాళి అర్పించారు ఈ సందర్భంగా బీసీ హక్కుల సాధన సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి పెరుగు కుమార్, దళిత హక్కుల పోరాట సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి వంకాయలపాటి చిరంజీవి లు మాట్లాడుతూ సంఘంలో సమాజంలో అందరూ చదువుకోవాలని పోరాడి స్కూలు ఏర్పాటు చేసిన గొప్ప నేత జ్యోతిరావు పూలే అన్నారు కులాంతర మతంతారా వివాహాలకు వ్యతిరేకంగా నాడు పోరాటం అన్నారు సమాజంలో అందరూ కలిసి ఉండాలని ప్రజలందరినీ మేల్కొల్పిన గొప్ప వ్యక్తి మహాత్మ జ్యోతిరావు పూలే అన్నారు, నాడు సమాజంలో అంటరానితనానికి వ్యతిరేకంగా పోరాడిన గొప్ప నేత జ్యోతిరావు పూలే అన్నారు అతనికి బిజెపి సర్కార్ భారతరత్న ప్రకటించాలని కోరారు కార్యక్రమంలో రేషపల్లి నవీన్ కేదాసు రమేష్ జలగం ప్రవీణ్ కూరాకుల పాల్, దోనికేని రమేష్, బీదర్, సాయి

# ఉచిత వైద్య శిబిరాలతో పేదలకు మేలు




## - మరిపెడ వైద్యాధికారి డాక్టర్ గుగులోతు రవి

## - జన వికాస సంస్థ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

మరిపెడ,నవంబర్ 28,మేజర్ న్యూస్(సూర్య):ఉచిత వైద్య శిబిరాలు పేదల ప్రజలకు ఎంతో ఉపయోగపడుతాయనివైద్య అధికారి డాక్టర్ గుగులోతు రవి అన్నారు.గురువారం మరిపెడ మండలంలోని బురహన్ పురం గ్రామంలో జన వికాస సంస్థ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా డాక్టర్ రవి మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రతతో పాటు వ్యక్తిగత పరిశుభ్రతను పాటించాలని అన్నారు.దోమల నియంత్రణతో వ్యాధులు రాకుండా ముందస్తు జాగ్రత్తలు పాటించాలని తెలిపారు.నేడు మన తీసుకునే ఆహారం,వాతావరణంలో వస్తున్న మార్పులు,ఇతర కాలుష్యాల వలన ప్రతి ఒక్కరు అనారోగ్యాల బారిన పడుతున్నారని,ఇలాంటి పరిస్థితిలో ఆరోగ్యం పట్ల నిర్లక్ష్యం వద్దని,ప్రతిఒక్కరూ ఎప్పటికప్పుడు వైద్య పరీక్షలు చేసుకొని ఆరోగ్య జాగ్రత్తలు పాటించాలని సూచించారు ప్రస్తుత సమాజంలో చాలా మంది బిజీ అయిపోయి ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపడం లేదన్నారు.ఫలితంగా తక్కువ వయసులోనే బీపీ,షుగర్ వంటి వ్యాధుల బారిన పడుతున్నారన్నారు.

నిత్యం వ్యాయమం చేయడం ద్వారా ఆరోగ్యంగా జీవించవచ్చునని హితవు పలికారు.సమతుల్య ఆహారం తీసుకోవాలని సూచించారు.ఆరోగ్య నియమాలను ప్రతి ఒక్కరూ పాటించాలని కోరారు.ఈ వైద్య శిబిరంలో 150 మందిని పరీక్షించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు.కార్యక్రమంలో సెంటర్ మేనేజర్ గంధసిరి ఉపేంద్ర, పంచాయతీ కార్యదర్శి సుమలత,సూపర్వైజర్ లక్ష్మీ కుమారి,హెచ్ఈఓ కృష్ణ, ఏఎన్ఎం లలిత,హెల్త్ అసిస్టెంట్ వీరన్న,ఆశ కార్యకర్త వెంకటరమణ,సంస్థ సహా కోఆర్డినేటర్లు జుజ్జూరి ఉపేంద్ర దోనికెన ఉపేంద్ర, గ్రూప్ లీడర్లు,సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు బుడిగె సతీష్‌గౌడ్ ఆధ్వర్యంలో కస్తూర్బా విద్యార్థినులకు స్టడీ మెటీరియల్ అందజేత



గూడూరు నవంబర్ 28 మేజర్ న్యూస్ (సూర్య) మండలంలోని బ్రాహ్మణపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు బుడిగె సతీష్‌గౌడ్ సామాజిక సేవా కార్యక్రమాల్లో ముందు వరుసలో ఉంటున్నారు. గ్రామంలో ఎవరికి ఎలాంటి ఆపద వచ్చినా.అందరి సహకారంతో తనవంతు సాయం అందిస్తూ ముందుకు వెళ్తున్నారు. ప్రత్యేకంగా విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తూ చదువులో ఉత్తమ ఫలితాలు సాధించేందుకు అవసరమైన ఆర్థిక సాయం, స్టడీ మెటీరియల్ ప్రతి సంవత్సరం అందిస్తున్నారు. ఈ సంవత్సరానికి గాను , గ్రామంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో 41మంది పదవ తరగతి విద్యార్థినులకు అవసరమైన స్టడీ మెటీరియల్‌ను బుడిగె సతీష్‌గౌడ్ బుధవారం అందజేశారు. పాఠశాలలో ప్రిన్సిపాల్ వెన్నం సునీత అధ్యక్షతన ఏర్పాటు చేసిన కార్యక్రమంలో విద్యార్థినులకు అందజేశారు. ఈ సందర్భంగా బుడిగె సతీష్‌గౌడ్ మాట్లాడుతూ... పదో తరగతి విద్యార్థినులు పట్టుదలతో చదువుకుని ఉత్తమ ఫలితాలు సాధించి పాఠశాలకు, గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని అన్నారు. విద్యార్థినుల చదువుల కోసం తాను ఎల్లవేళలా సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. ప్రిన్సిపాల్ సునీత మాట్లాడుతూ... విద్యార్థుల భవిష్యత్ కోసం దాతలు ముందుకు వచ్చి చేయూత అందించడం అభినందనీయమని కొనియాడారు. పదో తరగతి విద్యార్థినులకు అత్యంత అవసరమైన స్టడీ మెటీరియల్ అందించిన బుడిగె సతీష్‌గౌడ్‌ను శాలువాతో సన్మానించి, ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు భూపతి శ్రీను, ఈసం గణేష్, ఉపాధ్యాయులు తదితరులు



# విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి తహసీల్దార్ శ్రీనివాస్, ఎంపీడీవో నర్సింగరావు



తొర్రూర్ నవంబర్ 28 మేజర్ న్యూస్ (సూర్య) తొర్రూర్ మండలంలోని వెలికట్ట ప్రాథమిక, ఉన్నత పాఠశాలను ఎంఈఓ మహంకాళి బుచ్చయ్యతో కలిసి తహసీల్దార్ శ్రీనివాస్ ఎంపీడీఓ నర్సింగరావు లు తనిఖీ చేశారు.విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజన నాణ్యతను పరిశీలించారు. విద్యార్థుల కు అందిస్తున్న మధ్యాహ్న భోజన నాణ్యత పై విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. మెనూ ప్రకారం విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అందించాలని, ఏ రోజు ఏమి వండుతారో ప్రదర్శనకు ఉంచాలని హెచ్ఎం ఉమాదేవి కి సూచించారు .ఈ సందర్భంగా తహసీల్దార్, ఎంపీడీఓ లు మాట్లాడుతూ....ప్రభుత్వ పాఠశాలలకు సరఫరా చేస్తున్న బియ్యం వల్లే అన్న ముద్దగా మారుతుందని, పాఠశాలలకు నాణ్యమైన బియ్యం సరఫరా చేయాలని పౌరసరఫరాల శాఖ అధికారులకు తెలియజేస్తామని తెలిపారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించకపోతే చర్యలు తీసుకుంటామన్నారు.కార్యక్రమంలో హెచ్ఎంలు ఉమాదేవి, శ్రీనుబాబు , ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# సైన్స్ పరిజ్ఞాన కాలంలో మూఢనమ్మకాలను నమ్మొద్దు





ఇనుగుర్తి, నవంబర్ 28, మేజర్ న్యూస్ (సూర్య): ఇనుగుర్తి మండల కేంద్రంలోని స్థానిక సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాలలో గురువారం పోలీస్ ఆధ్వర్యంలో సైబర్ నేరాలపై అవగాహన సదస్సును నిర్వహించారు.ఈ సందర్భంగా మహబూబాబాద్ రూరల్ సిఐ సర్వయ్య మాట్లాడుతూ సైన్స్ పరిజ్ఞానంలో ఉన్న ఈ కాలంలో కొంతమంది ప్రజలు మూఢనమ్మకాలను గుడ్డిగా నమ్ముతున్నారని విద్యార్థులు అలాంటి వారిలో చైతన్యాన్ని తీసుకువచ్చి అవగాహన కల్పించాలని అన్నారు.బాల్య వివాహాలను అరికట్టడానికి విద్యార్థులు సహకరించాలని,మైనర్ వివాహాలను ప్రోత్సహించొద్దని 18 సంవత్సరాలు నిండిన తర్వాతే అమ్మాయి వివాహాలు చేసుకోవాలని అన్నారు.బ్యాంకు లావాదేవీలకు సంబంధించి గుర్తు తెలియని వ్యక్తుల నుండి ఫోన్ కాల్స్ వస్తే వారికి ఎలాంటి వ్యక్తిగత వివరాలను,ఓటిపిలను చెప్పకూడదని,అవాంఛిత సందేహాల లింకులను తెరవకూడదని అన్నారు.విద్యార్థులు ప్రేమ వ్యవహారాలు వంటి చెడు సావాసాలకు అలవాటు కావద్దని,మంచి విద్యను అభ్యసించి ప్రభుత్వ కొలువులను సాధించాలని,ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్నందుకు గర్వపడాలని అన్నారు.విద్యార్థులు విధిగా వ్యక్తిగత పరిశుభ్రతను పాటించి చెడు వ్యాధులు ప్రబలకుండా జాగ్రత్తలు పాటించాలని అన్నారు.ప్రతి ఒక్క విద్యార్థిని తమ తల్లిదండ్రులకు సైబర్ నేరాలపై అవగాహనను కల్పించాలని,ఎవరైనా సైబర్ నేరాల బారిన పడితే పోలీసులకు ఫిర్యాదు చేయాలని,సైబర్ నేరాల ఫిర్యాదుల కొరకు 1930 టోల్ ఫ్రీ నెంబర్ ను సంప్రదించాలని అన్నారు.అనంతరం కోల్కత్తాలో నిర్వహించిన జాతీయ స్థాయి చెస్ పోటీల్లో పాల్గొన్న ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న రవళికను ఉపాధ్యాయుల బృందం మరియు సిఐ సర్వయ్య,ఎస్సై మురళీధర్ రాజ్ శాలువాతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాల ప్రిన్సిపాల్,వైస్ ప్రిన్సిపాల్,ఉపాధ్యాయుల బృందం,పోలీస్ బృందం మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# సమగ్ర కుటుంబ సర్వే కేంద్రాన్ని పరిశీలించిన.ఎంపీడీవో




పరకాల రూరల్ నవంబర్ 28 మేజర్ న్యూస్: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర కుటుంబ కుల గణన సర్వే 10 గ్రామాలలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి పెద్ది ఆంజనేయులు మండల పంచాయతీ అధికారి భాస్కర్ మరియు సూపర్వైజర్ ల పర్యవేక్షణలో పూర్తిస్థాయిలో చేపడం జరిగింది. అట్టి సమగ్ర కుటుంబ కుల గణన సర్వే పత్రాలను ఆన్లైన్ చేయుటకు ఆన్లైన్ కేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగింది గురువారం సర్వే పత్రాలు ఆన్లైన్ చేయు కేంద్రాన్ని పరకాల మండల పరిషత్ అభివృద్ధి అధికారి పెద్ది ఆంజనేయులు మండల పంచాయతీ అధికారి భాస్కర్ పరిశీలించారు ఆన్లైన్ చేయు విధానంలో తప్పులు లేకుండా చూసుకోవాలని తగు సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్లు పుణ్యవతి .కుమారస్వామి పంచాయతీ కార్యదర్శులు. సర్వే అధికారులు. కంప్యూటర్ ఆపరేటర్స్ తదితరులు పాల్గొన్నారు.

## జ్యోతిబాపూలే అణగారిన వర్గాల అభ్యున్నతి కృషి చేసిన మహనీయుడు

## -టిజిఓ జిల్లా అధ్యక్షులు మహ్మద్ రఫీ

## ఘనంగా మహాత్మ జ్యోతిబాపూలే 134 వర్ధంతి



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, 28 మేజర్ న్యూస్(సూర్య):జ్యోతిబాపూలే అణగారిన వర్గాల అభ్యున్నతి కృషి చేసిన మహనీయుడని టిజిఓ జిల్లా అధ్యక్షులు మహ్మద్ రఫీ అన్నారు.మహాత్మ జ్యోతిబాపూలే 134 వర్ధంతిని పురస్కరించుకొని జిల్లా ఉద్యోగ సంఘాల జేఏసీ చైర్మన్ వడ్డే బోయిన శ్రీనివాస్ ఆధ్వర్యంలో నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఉద్యోగ సంఘాల సెక్రటరీ జనరల్ తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు మహ్మద్ రఫీ మాట్లాడుతూ అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం విద్య ద్వారా జ్ఞానం, వికాసం ,సామాజిక స్పృహ వస్తుందని ఈ భారతదేశానికి చదువు గొప్పతనం నేర్పిన గొప్ప సామాజిక యోధుడని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉద్యోగుల జేసీ చైర్మన్ వడ్డెబోయిన శ్రీనివాస్ జేఏసీ సెక్రటరీ జనరల్ అసోసియేట్ ప్రెసిడెంట్ వేల్పుల శ్రీనివాస్, జిల్లా ప్రధాన కార్యదర్శి కొప్పు ప్రసాద్,ఉపాధ్యక్షులు శ్రీనివాస్,డిపి గణేష్ , వేముల సురేష్, బానోతు వీరన్న అరుణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## రక్తహీనత లేని తెలంగాణ లక్ష్యం

## అనీమియా ముక్త్ తెలంగాణ

## కోసం విద్యార్థులకు రక్త పరీక్షలు



దేవరుప్పుల నవంబర్ 28 (మేజర్ న్యూస్ సూర్య): విద్యార్థుల్లో రక్తహీనతను నివారించి అనీమియా ముక్త్ తెలంగాణ గా తీర్చిదిద్దడమే రాష్ట్ర వైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ లక్ష్యమని దేవరుప్పుల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు డాక్టర్ రజినీకాంత్, డాక్టర్ వనజ లు అన్నారు. గురువారం దేవరుప్పుల మండలంలోని సింగరాజుపల్లి మండల ప్రజా పరిషత్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు అంబటి అంజయ్య ఆధ్వర్యంలో పాఠశాలలో అనీమియా ముక్త్ తెలంగాణ అనే అంశంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్రీయ బాల్ స్వాస్థ్య కార్యక్రమ్ (ఆర్.బి.ఎస్.కె) వైద్య బృందం 5 నుండి 9 సంవత్సరముల లోపు విద్యార్థులకు హీమోగ్లోబిన్ లెవెల్స్ పరీక్షించడం జరిగింది. విద్యార్థులు ఆరోగ్యంగా ఉంటేనే దేశం సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటుందని ఆకాంక్షించారు. విద్యార్థులెవరూ రక్తహీనతతో బాధపడకూడదనే ఉద్దేశంతో రాష్ట్రస్థాయిలో అనీమియా ముక్త్ తెలంగాణ కార్యక్రమానికి రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సుచిత్రానంద్ చైతన్య సునీతవైద్య సిబ్బంది పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

# బడుగు బలహీన వర్గాలకు స్ఫూర్తిదాత



## దేశంలో కుల వివక్షకు వ్యతిరేకంగా పోరాడిన మహనీయుడు పూలే

## బైరి రవికృష్ణ గౌడ్, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు

హసన్పర్తి, నవంబర్ 28, మేజర్ న్యూస్ (సూర్య)జ్యోతిరావు పూలే 134వ వర్ధంతి సందర్భంగా బుధవారం హన్మకొండ ఎస్డిఎల్సి సెంటర్ లోని సావిత్రి బాయి - జ్యోతిరావు పూలే విగ్రహాల వద్ద బీసీ సంక్షేమ సంఘం వరంగల్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన జ్యోతిరావు పూలే వర్ధంతి కార్యక్రమము జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బైరి రవికృష్ణ గౌడ్ హాజరై జ్యోతిరావు పూలే - సావిత్రిబాయి పూలే విగ్రహాలకు పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా బైరి రవికృష్ణ గౌడ్ మాట్లాడుతూ.. కులం పేరుతో తరతరాలుగా అణిచివేతకు గురవుతున్న బడుగు బలహీన వర్గాల ప్రజలకు అండగా నిలిచిన మహనీయుడు జ్యోతిరావు పూలే అని అన్నారు స్త్రీలకు చదువు ఎంతో అవసరమని వారికి పాఠశాలలు రూపొందించి, వారికి ఆత్మస్థైర్యం కల్పించి, వారి హక్కుల కోసం పోరాడి, సాధికార కల్పన కోసం కృషి చేసిన గొప్ప వ్యక్తి జ్యోతిరావు పూలే అని తెలిపారు దేశంలో కులవివక్షకు వ్యతిరేకంగా పోరాడుతు, దిగువ కులాల ప్రజలకు సమాన హక్కులను పొందడానికి సత్యశోధక్ సమాజ్ ను ఏర్పాటు చేశాని గొప్పవ్యక్తి జ్యోతిరావు పూలే అని అన్నారు. బీసీ సంక్షేమ సంఘం వరంగల్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్ మాట్లాడుతూ.. బడుగు బలహీన వర్గాల ప్రజలు జ్యోతిరావు పూలే ను స్ఫూర్తిగా తీసుకొని రాబోయే రోజుల్లో బహుజనులకు రాజ్యాధికారం వచ్చే విదంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాకతీయ యూనివర్సిటీ రిటైర్డ్ ప్రొఫెసర్ కూరపాటి వెంకటనారాయణ, పద్మశాలి సంఘం జిల్లా అధ్యక్షులు డాక్టర్ చంద మల్లయ్య, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు దాడి మల్లయ్య యాదవ్, బచ్చు ఆనందం, బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్ల సంపత్ కుమార్, కాకతీయ యూనివర్సిటీ ఈసీ నెంబర్ డాక్టర్ చిర్ర రాజు గౌడ్, బీసీ విద్యార్థి సంఘం కేయు ఇన్చార్జ్ ఆరగంటి నాగరాజు, బీసీ సంక్షేమ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కాసగాని అశోక్ గౌడ్, జిల్లా కార్యదర్శి పెరుమండ్ల అనిల్, మధు, అనిల్ తదితరులు పాల్గొన్నారు

# అయ్యప్ప స్వాములకు బ్రీత్ ఎనలైజర్ చేయడం అనాగరిక చర్య



## డిపో మేనేజర్ పై చర్యలు తీసుకోండి

## ఆర్టీసీ రీజనల్ మేనేజర్ కు వినతి పత్రం

## పాలకుర్తి బిజెపి అసెంబ్లీ కన్వీనర్ పూసాల శ్రీమాన్

## తొర్రూర్ బిజెపి శాఖ అధ్యక్షులు పల్లె కుమార్

తొర్రూర్ నవంబర్ 28 మేజర్ న్యూస్ (సూర్య)తొర్రూరు ఆర్టీసీ డిపో లో అయ్యప్ప మాలాదారులకు బ్రీత్ ఎనలైజర్ పరీక్షలు చేస్తూ అవమానిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని, వారికి వత్తాసు పలుకుతూ అయ్యప్ప భక్తులు పట్ల దురుసుగా ప్రవర్తించిన తొర్రూరు డిపో మేనేజర్ ను సస్పెండ్ చేయాలని ఈరోజు బీజేపీ తొర్రూరు శాఖ అధ్యక్షుడు పల్లె కుమార్ ఆధ్వర్యంలో ఆర్టీసీ రీజనల్ మేనేజర్ వరంగల్ గార్కి వినతిపత్రం అందజేయడం జరిగింది.ఈకార్యక్రమంలో బీజేపీ పాలకుర్తి నియోజకవర్గ కన్వీనర్ పూసాల శ్రీమాన్ మాట్లాడుతూ అయ్యప్ప మాలాదారులకు బ్రీత్ ఎనలైజర్ పరీక్షలు చేయడం అవమానకరం అని,ఇది ముమ్మాటికీ యావత్ హైందవ సంస్కృతి సాంప్రదాయాలను,ఆచార వ్యవహారాలను అవమానించడమేనని,కఠిన నియమాలతో ఎంతో నిష్టగా పవిత్ర ధీక్షలో ఉన్న అయ్యప్ప మాలాదారులకు బ్రీత్ ఎనలైజర్ పరీక్షలు చేయడం అయ్యప్ప భక్తుల విశ్వాసాన్ని నమ్మకాన్ని,ధీక్షను అపవిత్రం చేయడమేనని, అయ్యప్ప భక్తుల పట్ల దురుసుగా ప్రవర్తించిన డిపో మేనేజర్ ను వెంటనే సస్పెండ్ చేయాలని, అయ్యప్ప మాలాదారులకు బ్రీత్ ఎనలైజర్ పరీక్షలు చేసిన సిబ్బంది ని వెంటనే విధుల నుండి తొలగించాలని డిమాండ్ చేశారు.కాంగ్రెస్ పాలన లో హిందువులు అడుగడుగునా అవమానాలు ఎదుర్కొంటున్నారని, హైందవ ధర్మాన్ని అవమానించిన ఏ ప్రభుత్వం మనుగడ సాగించలేదని, ఈరోజు తొర్రూరు అయ్యప్ప భక్తుల్లో చైతన్యం వచ్చి డిపో ఎదుట ఆంధోళన చేయడం శుభసూచకం అని, రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అన్ని డిపోలలో అయ్యప్ప మాలాదారులకు బ్రీత్ ఎనలైజర్ పరీక్షల నుంచి మినహాయింపు ఇస్తూ ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసి హిందువుల మనోభావాలను గౌరవించాలని, అయ్యప్ప భక్తుల కు భేషరుతుగా క్షమాపణలు చెప్పాలని, ఘటనపై సమగ్ర విచారణ జరిపి తొర్రూరు డిపో మేనేజర్ ను వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో హిందూ ఆలయ సంరక్షణ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మార్క సునీల్,వీహెచ్పీ వరంగల్ విభాగ్ కార్యదర్శి శ్రీరాం ఉదయ్ కుమార్,వీహెచ్పీ వరంగల్ నగర సహాయ కార్యదర్శి ఎడెల్లీ సందీప్, బీజేపీ తొర్రూరు ప్రధాన కార్యదర్శి పైండ్ల రాజేష్,బీజేవైఎం మానుకోట జిల్లా ప్రధాన కార్యదర్శి కాగు నవీన్,బీజేవైఎం మానుకోట జిల్లా కాలేజీ అవుట్ రీచ్ కన్వీనర్ నూకల నవీన్,మండల నాయకులు పప్పుశెట్టి సంతోష్ పాల్గొన్నారు.

# మహబూబాబాద్ ఆర్టీసీ అద్దె బస్సు డ్రైవర్లు ధర్నా



### సిఐటీయు పట్టణ కార్యదర్శికుమ్మరి కుంట్ల నాగన్న

మహబూబాబాద్,నవంబర్ 28, మేజర్ న్యూస్ (సూర్య):-మహబూబాబాద్ పట్టణంలోని ఆర్టీసీ డిపో నందు తమ సమస్యలు పరిష్కరించాలని గురువారం ధర్నా చేయటం జరిగింది. దీనిని ఉద్దేశించి సిఐటీయు పట్టణ కార్యదర్శి కుమ్మరి కుంట్ల నాగన్న మాట్లాడుతూ ఎనలైజర్లు సరైన సమాచారం ఇవ్వకపోవడంతో ఆర్టీసీ యాజమాన్యం కాంట్రాక్ట్ ఉద్యోగులను సర్వీసు నుంచి తొలగించడం జరిగింది తాజాగా బుధవారం స్వామి మాలధారణ వేసుకున్నా డ్రైవర్ విధులకు హాజరు అయ్యే క్రమంలో ఆ స్వామికి బ్రీత్ అనలైజర్ లో తప్పుడు సమాచారం ఇవ్వడంతో కాంట్రాక్టు ఉద్యోగులు సర్వీసులు నిలిపి ఆర్టీసీ బస్టాండ్ లో నిరసన తెలిపారు. ఇప్పటికైనా ఆర్టీసీ యాజమాన్యం సరైన బ్రీత్ అనలైజర్ లు వాడి ఎవ్వరికీ ఇబ్బంది కలిగించకుండా చూడాలని కాంట్రాక్టు ఉద్యోగులు సంఘం నాయకులు తెలిపారు. అలాగే బ్రీత్ అనలైజ్ఏర్ తప్పుడు సమాచారం వలన సర్వీసు నుండి తొలగించిన వారిని వెంటనే విధుల్లోకి తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు...ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు పాత చంద్రశేఖర్, ఐలేష్, శ్రావణ్, మహేందర్ కొమురెల్లి, రమేష్, సతీష్, రాజు, సంపత్, సంతు ఎలేందర్, ప్రవీణ్, శ్రీశైలం, ఐలయ్య, వెంకటేష్, సాయి తదితరులు పాల్గొన్నారు

# ఆన్లైన్ మోసాల పట్ల జాగ్రత్తగా ఉండాలి: సిఐ సాయి రమణ





దుగ్గొండి నవంబర్ 28 (మేజర్ న్యూస్ ): విద్యార్థులు ఆన్లైన్ మోసాల పట్ల జాగ్రత్తగా ఉండాలని దుగ్గొండి సర్కిల్ ఇన్స్పెక్టర్ సాయి రమణ అన్నారు. మండలంలోనిగిర్నిబావి మహాత్మ జ్యోతిబాపూలే గురుకుల పాఠశాలలో జ్యోతిరావు పూలే వర్ధంతి సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమానికి దుగ్గొండి సర్కిల్ ఇన్స్పెక్టర్ సాయి రమణ ముఖ్య అతిథులుగా , సబ్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర్లు విచ్చేసి మహాత్మా జ్యోతిరావు పూలే చిత్రపటానికి జ్యోతి ప్రజ్వలన గావించి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఏర్పాటుచేసిన సమావేశంలో సీఐ గారు మాట్లాడుతూ మైనర్లు డ్రైవింగ్ చేయరాదని ఆన్లైన్ మోసాల పట్ల జాగ్రత్తగా ఉండాలని సెల్ ఫోన్ అవసరానికి మాత్రమే వినియోగించాలని, దొంగతనాలు, ఆన్లైన్ మోసాల పట్ల తగు జాగ్రత్తలు తీసుకోవాలని డ్రగ్స్,మత్తు పానీయాలకు దూరంగా ఉండాలని, బాల్యవివాహాలు అసాంఘిక కార్యకలాపాలు జరిగినప్పుడు తక్షణమే డయల్ 100 కి సమాచారం ఇవ్వాలని,అదేవిధంగా ఆన్లైన్ మోసాలను పసిగట్టి వెంటనే 1930కు సమాచారం ఇవ్వాలని విద్యార్థులకు అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సబ్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ వ్యక్తిగత క్రమశిక్షణ ఉండాలని ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా పోలీసుల దృష్టికి తీసుకురావాలని విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ ఓదెల మల్లయ్య మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి గా నిలిచిన మహాత్మ జ్యోతిరావు పూలే స్మరిస్తూ తన ఆశయాలకు అనుగుణంగా చదువును ఆయుధంగా మలచుకొని ప్రభుత్వం కల్పిస్తున్న నాణ్యమైన విద్యను,పౌష్టికారాన్ని హాస్టల్ సదుపాయాన్ని వినియోగించుకొని విద్యార్థులందరూ ఉన్నత శిఖరాలను అధిరోహించాలి.

# దీక్ష దివాస్ కార్యక్రమానికి రావాలని

# మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు పిలుపు




పెద్ద వంగర నవంబర్28 సూర్య మేజర్ న్యూస్రాష్ట్ర మాజీ మంత్రివర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు 29-11-2024 శుక్రవారం రోజున ఉదయం 9:00 గంటలక బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో దీక్ష దివస్ కార్యక్రమం నాయకులు అందరు రావాలని అయన కోరారు. ఈకార్యక్రమంలో పాల్గొనవారు పాలకుర్తి దేవస్థానం మాజీ ఛైర్మన్ వి రామచంద్రయ్య శర్మ తొర్రుర్ మాజీ మార్కెట్ కమిటి చైర్మన్ కేతిరెడ్డి కలెసోమనర్సింహా రెడ్డి మండల బి ఆర్ ఎస్ ప్రధాన కార్యదర్శి శ్రీరాం సంజయ్ మండల నాయకులు శ్రీరాం సుధీర్ కుమార్ మండల పార్టీ ఉపాధ్యక్షుడు కనుకుంట్ల వెంకన్న మాజీ సర్పంచ్ లు విశ్వనాధుల జ్ఞానేశ్వర చారి చింతల భాస్కర్ మాజీ ఎంపీటీసీ పసులెటి వెంకట్రామయ్య పాలకేంద్ర చైర్మన్ తోర్రుర్ రాసల సమ్మయ్య గ్రామ పార్టీ అధ్యక్షులు అరుట్ల వెంకట్ రెడ్డి కేశబోయిన.కుమారస్వామి బానోత్ శ్రీను మండల యూత్ అధ్యక్షుడు కసాని హరీష్ మండల యూత్ ప్రధాన కార్యదర్శి కూతురు అనుదీప్ మండల ప్రచార కార్యదర్శి గద్దల వెంకన్న మాజీ వార్డు సభ్యులు ధర్మారాపు యకయ్య ఈదురు వెంకన్న మాజీ విద్య కమిటీ చైర్మన్ పాతుగరిటి శ్రీశైలం జటోత్ గోపాల్ బానోత్ భోజ్య పసుల వెంకటయ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం



మరిపెడ,నవంబర్ 28,మేజర్ న్యూస్(సూర్య):మరిపెడ మండలం ఉల్లేపల్లి గ్రామం ఇటీవల అనారోగ్యంతో ఉల్లెందుల లింగయ్య మరణించారు. విషయం తెలుసుకున్న గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు మృతుని కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయంగా 50 కేజీల బియ్యం 3000 నగదు అందజేసి ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఈ కార్యక్రమంలో బొడ్డు వెంకన్న,నావిల సావిత్రి,కోల మల్లయ్య, ఉల్లోజు జానయ్య,బొడ్డు వీరన్న,ఉల్లెందుల ప్రభాకర్, బంటు వెంకన్న,నావిల గోపయ్య,పాల్వాయి వెంకన్న,బంటు ఎల్లయ్య, బొడ్డు ఉపేందర్,కాంచనపల్లి ఉప్పలయ్య,గుండా రామన్న,నక్క రాము, ఉల్లెందుల బిక్షం,చింతోజు ధనమ్మ తదితరులు ఉన్నారు

## ఘనంగా మహాత్మ జ్యోతిబాపూలే వర్ధంతి వేడుకలు



తొర్రూరు నవంబర్ 28 మేజర్ న్యూస్ (సూర్య)సంఘసంస్కర్తగా, సామాజిక శాస్త్రవేత్తగా సమ సమాజ స్థాపనకై అహర్నిశలు కృషిచేసి కుల వివక్షతకు వ్యతిరేకంగా పోరాడిన దీశాలి రచయిత మహాత్మ జ్యోతిబాపూలే 134వ వర్ధంతి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. గురువారం పట్టణ కేంద్రంలో ఆయన విగ్రహానికి పూలమాలయ వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య మాట్లాడుతూ సంఘసంస్కర్త, కుల నిర్మూలన పోరాటయోధుడు మహాత్మ జ్యోతిరావు పూలే అని అన్నారు. మహాత్మ జ్యోతిబాపూలే ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ జీనుగా సురేందర్ రెడ్డి, జ్యోతిరావు పూలే వ్యవస్థాపక అధ్యక్షుడు గుండాల నరసయ్య, స్థానికులు ఈశ్వరయ్య అక్కిరెడ్డి వెంకటరెడ్డి మహేందర్ సురేష్ మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## ద్విచక్ర వాహన స్టాండ్ ను సద్వినియోగం చేసుకోవాలి

### మార్కెట్ డైరెక్టర్ ఆయూబ్ ఖాన్



కేసముద్రం,నవంబర్ 28, మేజర్ న్యూస్ (సూర్య): ద్విచక్ర వాహన స్టాండ్ ను సద్వినియోగం చేసుకోవాలని కేసముద్రం వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ మహమ్మద్ అయూబ్ ఖాన్ ద్విచక్ర వాహనదారులను కోరారు. కేసముద్రం రైల్వే స్టేషన్ సమీపంలోని గాంధీ సెంటర్లో చింతకుంట్ల యాదగిరి ఏర్పాటు చేసిన ద్విచక్ర వాహనాల స్టాండ్ ను మార్కెట్ డైరెక్టర్ అయూబ్ ఖాన్ తో కలిసి కేసముద్రం రైల్వే స్టేషన్ మాస్టర్ గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా అయూబ్ ఖాన్ మాట్లాడుతూ.. కేసముద్రం మండలంలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చే ద్విచక్ర వాహన దారులు తమ వాహనాలను యాదగిరి ఏర్పాటుచేసిన వెహికిల్ స్టాండ్ లో భద్రపరచుకొని రైలు ప్రయాణం చేయుటకు అనుకూలంగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ధనసరి సింగిల్ విండో డైరెక్టర్ కొండ్రెడ్డి రవీందర్ రెడ్డి, కొండ సురేష్, తోట సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## మండల ప్రజా పరిషత్ కార్యాలయం ఏర్పాటుపై హర్షం వ్యక్తం చేసిన కాంగ్రెస్ నాయకులు

ఇనుగుర్తి, నవంబర్ 28, మేజర్ న్యూస్ (సూర్య): నూతనంగా ఏర్పడిన ఇనుగుర్తి మండలానికి ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న మండల ప్రజా పరిషత్తు కార్యాలయం ఏర్పాటుకు తెలంగాణ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయటంతో మండల ప్రజల ఆనందానికి అవధులే లేవు.గురువారం జరిగిన మండల కాంగ్రెస్ పార్టీ సమావేశంలో కూరెల్లి సతీష్ మాట్లాడుతూ ఇనుగుర్తి మండల ప్రజా పరిషత్ కార్యాలయం ఏర్పాటుకు కృషి చేసినందునకు ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డికి,ఎమ్మెల్యే మురళి నాయక్ కి,ప్రభుత్వ ముఖ్య సలహాదారుడు వేం నరేందర్ రెడ్డికి మరియు మహబూబాబాద్ ఎంపీ పోరిక బలరాం నాయక్ లకు మండల కాంగ్రెస్ పార్టీ తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఇనుగుర్తి గ్రామ పార్టీ అధ్యక్షుడు గంజి రాజేందర్ రెడ్డి,జిల్లా ప్రచార కార్యదర్శి బైరు అశోక్,జిల్లా ప్రధాన కార్యదర్శి చిన్నాల కట్టయ్య,కొట్టం మహేందర్, దేవులపల్లి వెంకన్న,మార్కెట్ డైరెక్టర్ కొట్టం రాము,మురళి,కుంచాల రమేష్,కొణతం రాములు,గండు అజయ్,ప్రశాంత్,పరుపాటి రామన్న తదితరులు పాల్గొన్నారు.

## ప్రస్తుతం శాస్త్ర సాంకేతిక రంగాల యుగంలో జీవిస్తున్నాం-నిట్ ప్రొఫెసర్ ఆంజనేయులు




ధర్మసాగర్ నవంబర్ 28 (మేజర్ న్యూస్)బీ ప్రస్తుతం మనమంతా శాస్త్ర సాంకేతిక యుగంలో జీవిస్తున్నామని ఎందుకు తగినట్లుగానే విద్యార్థులను తీర్చిదిద్దాలని నెట్టు ప్రొఫెసర్ ఆంజనేయులు కోరారు. ధర్మసాగర్ మండలం ఉనికిచెర్ల గ్రామంలో గురువారం నిర్వహించిన జిల్లాస్థాయి చెకుముకి సంబరాల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఉనికిచెర్ల లోని శ్రీనివాస రామానుజన్ కాన్సెప్ట్ స్కూల్ ఆవరణలో నిర్వహించిన చెకుముకి సంబరాల్లో ఆయన మాట్లాడుతూ కాజీపేట, హనుమకొండ, వరంగల్ ట్రైసిటీస్గా ఎంతో పేరు పొందాయని దాంట్లో నీట్ ఈ ప్రాంతానికి తలమానికంగా ఉందని ఆయన కొనియాడారు. నెట్ ప్రొఫెసర్ గా తాను చెప్పుకోవడం పనిచేయటం ఎంతో గర్వంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్తలతో ముఖాముఖిలో భాగంగా ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా మరో ప్రొఫెసర్ రవికుమార్ మాట్లాడుతూ క్రీడలు మానసిక ప్రశాంతతకు, జట్టు బావను పెంపొందించడంతోపాటు శరీర దారుఢ్యాన్ని పెంచుతాయని అన్నారు. ఆచార్య రాములు డార్విన్ పరిణామ సిద్ధాంతం సామాజిక అభివృద్ధిలో మూఢనమ్మకాల నిర్మూలనలో ఇలా దోహదపడుతుందో ఆయన తెలియజేశారు. జిల్లాలోని 14 మండలాల నుండి 143 మంది విద్యార్థులు పాల్గొనగా తెలుగు మీడియం విభాగంలో ఫాతిమా బాలికోన్నత పాఠశాల కాజీపేట, ప్రభుత్వ పాఠశాలలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పీచర, ప్రభుత్వ రెసిడెన్షియల్ పాఠశాల విభాగంలో తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాల బాయ్స్ వర్ధన్నపేట, ప్రైవేట్ పాఠశాల విభాగంలో ఢిల్లీ పబ్లిక్ స్కూల్ ప్రథమ స్థానం సాధించినట్లు తెలిపారు. వీరికి డిసెంబర్ 14, 15, 16 తేదీల్లో మూడు రోజులపాటు ఆదిలాబాద్ జిల్లాలో జరిగే రాష్ట్రస్థాయి చెకుముకి పోటీలకు ఎంపికయ్యారు. ఈ కార్యక్రమానికి సంధానకర్తగా బిక్షపతి వ్యవహరించగా, ధర్మ ప్రకాష్ కుమారస్వామి దయాకర్ వేణు క్రిజ్ మాస్టర్ గా వ్యవహరించారు. ఉమామహేశ్వరరావు ,శ్రీనివాస్ కుమారస్వామి, అశోక్, బిక్షపతి, వందన ,వివిధ పాఠశాల నుండి పాల్గొన్న గైడ్ టీచర్లు తల్లిదండ్రులు విద్యార్థులు పాల్గొన్నారు.

## మాజీ ఉపసర్పంచ్ యాసిన్ కుటుంబాన్ని పరామర్శించిన కడియం శ్రీహరి



ధర్మసాగర్ నవంబర్ 28 (మేజర్ న్యూస్)ధర్మసాగర్ మండలం చెందిన కాంగ్రెస్ నాయకుడు మహమ్మద్ యాసీన్ తండ్రి మృతి చెందిన వారి కుటుంబాన్ని గురువారం స్థానిక ఎమ్మెల్యే కడియం శ్రీహరి పరామర్శించారు.

# ఉపాధ్యాయునికి అంబేద్కర్ యువజన సంఘం సన్మానం



వరంగల్ ప్రతినిధి నవంబర్ 28 మేజర్ న్యూస్ (సూర్య)ఖిలావరంగల్ మండలం 43వ డివిజన్ తిమ్మాపురం గ్రామంలో ఇటీవల నూతనంగా భర్తీ అయిన ఉపాధ్యాయులు కంచర్ల దేవేందర్, అసిస్టెంట్ గా ప్రభుత్వ ఉద్యోగం పొందిన ఆకులపల్లి మౌనిక, కాకతీయ యూనివర్సిటీ నుండి డాక్టరేట్ పొందిన మిద్దపాక ఎల్లయ్యని రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా స్థానిక అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు ఇల్లందుల శ్రీకాంత్ అధ్యక్షతన గ్రామ కమ్యూనిటీ హాల్లో పూలమాల శాలువాతో సత్కరించారు. దేవేందర్ మౌనిక లను ప్రయోజకులుగా తీర్చిదిద్దిన వారి తల్లిదండ్రులు గౌరమ్మ కన్నయ్య కళావతులను ఈ సందర్భంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో నెహ్రూ యువ కేంద్రం కోఆర్డినేటర్ అన్వేష్ జాతీయ అవార్డు గ్రహీత ఆకుల పెళ్లి మధు, డిఎస్పీ పార్టీ రాష్ట్ర నాయకులు మేకల సుమన్ అంబేద్కర్, యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు మిద్దపాక ఎల్లయ్య, ప్రభుత్వ ఉపాధ్యాయులు ఇల్లందుల వెంకటస్వామి, ఏకశిలా యూత్ అసోసియేషన్ అండ్ లైబ్రరీ ముఖ్య సలహాదారులు మేకల సూరయ్య, మామునూరు గ్రామ మాజీ సర్పంచ్ ఎర్ర విజయ్ కుమార్, మాజీ ఎంపీటీసీ చింత ప్రకాష్, ఆర్పి చింత పద్మ, సంఘం మాజీ అధ్యక్షులు జన్న భరత్, అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు కొమ్ము భాస్కర్, కొమ్ము ఆనంద్, దుపెల్లి వంశీ అరవింద్ సునీల్ కిరణ్ మహిళలు తదితరులు పాల్గొన్నారు

# నేటితో ధర్మసాగర్ మండలంలో ముగిసిన కేంద్ర బృందం పర్యటన





## కేంద్ర బృందాన్ని ఆకట్టుకున్న కరుణాపురం చర్చ్

ధర్మసాగర్ నవంబర్ 28 (మేజర్ న్యూస్)బీ ధర్మసాగర్ మండలంలో గత నాలుగు రోజుల క్రితం ప్రారంభమైన కేంద్ర బృందం పర్యటన నేటితో ముగిసింది. గురువారం మండలంలోని పెద్ద పెండ్యాల కరుణాపురం గ్రామాల్లోని వివిధ ప్రాంతాలను కలియతిరిగి వారికి కావాల్సిన సమాచారాన్ని రాబట్టుకున్నారు. గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులను కలిసి మిడ్ డే మీల్స్ ఎలా అందిస్తున్నారు, పాఠశాల స్థితి గతులను ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. కేంద్ర బృందంలోని అధికారులైన బసంత్ సైన్, అంకిత వర్షిని, సుధీర్ యాదవ్, రంజిత్ సింగ్, రమేష్ దేస్వాల్, సీమ అగర్వాల్, అనామిక గుప్తా, పంకజ్ కుమార్ ఝ లతో కూడిన బృందం వీరంతా మండలంలోని పెద్ద పెండ్యాల గ్రామం లో ఎస్ హెచ్ జి గ్రూప్ సభ్యులతో కలిసి సమావేశం ఏర్పాటు చేసి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న ప్రోత్సాహకాలు వాటి ద్వారా మహిళలు పొందుతున్న లబ్ధి గురించి అడిగి తెలుసుకున్నారు. పెద్ద పెండ్యాల గ్రామంలో మహిళా సమాఖ్య ద్వారా నిర్వహిస్తున్న కిరాణా షాపును వారు పరిశీలించి దానిద్వారా ఎంతమంది లబ్ధి పొందుతున్నారని అడిగి తెలుసుకున్నారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించి విద్యార్థులతో మమేకమై పాఠశాల స్థితిగతులను, మెనూ ప్రకారం భోజనం అందిస్తున్నారా లేదా అన్న విషయాలను అడిగి తెలుసుకున్నారు. పాఠశాల విద్యార్థులతో కలిసి ప్రాజెక్టర్ ద్వారా సైన్స్ పాటలు విని ఆధునిక విద్య ఎలా ఉపయోగపడుతుంది అనే అంశాలపై వారు విద్యార్థులతో చర్చించారు.

**అందరినీ ఆకట్టుకున్న కరుణాపురం చర్చ్**

బృందంలోని ప్రతి ఒక్కరిని కరుణాపురం చర్చ్ ఆకట్టుకుంది. ఆసియా ఖండంలోనే రెండో స్థానంగా నిలిచిన అతిపెద్ద చర్చిల్లో కరుణాపురం నిలవడం ఎంతో హర్షనీయమని అన్నారు. ఆసియా ఖండంతో పాటు అనేక ప్రాంతాల నుండి ఈ చర్చిని సందర్శించడానికి క్రైస్తవులు, క్రైస్తవేతరులు వస్తున్నారన్న సంగతి తెలుసుకొని వారు చర్చి పెద్దలతో మాట్లాడారు. చర్చికి సంబంధించిన కట్టడాలు వాటి ఉపకారణాలు ఆయా దేశాల నుంచి తీసుకొచ్చినవిగా చర్చి పెద్దలు వివరించగా ఆశ్చర్య వ్యక్తం చేశారు. ఇటలీ, ఫ్రాన్స్ తదితర ప్రముఖ దేశాల నుండి చర్చికి కావలసిన మొక్కల నుండి డూమ్ వరకు ఫ్యాన్ ల నుండి మార్బుల్ వరకు, నగిసి చెక్కడాలు, ఇత్తడి రేకుల అలంకరణ, ప్రతి ఒక్కటి ఒక్క దేశానికి సంబంధించినవిగా చెప్పడంతో కేంద్ర బృందం ఆశ్చర్యంగా విన్నారు. అయితే ఇంత పెద్ద చర్చ్ లో భక్తులకు ఎలాంటి సౌకర్యాలు అందిస్తున్నారు వాటికి ఖర్చులు ఎవరు భరిస్తున్నారు అనే విషయాలపై వారు చర్చి పెద్దలను అడిగి తెలుసుకున్నారు. ఈ చర్చి ప్రాంగణం తో పాటు ఈ ప్రాంతమంతా ప్రశాంతంగా ఉందని చూపరులను ఎంతగానో ఈ ప్రాంతం ఆకట్టుకుంటుందని రాబోయే రోజుల్లో మరింత అభివృద్ధి చెందాలని వారు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో అనిల్ కుమార్, ఎంపీఓ అఫ్జల్, ఏపీఎం అనిత, ఎన్ఆర్ఈజీఎస్ జేఈ చిలక శ్రీనివాస్, టెక్నికల్ అసిస్టెంట్ ఎస్ కరుణాకర్, చర్చి పాస్టర్ గోపు ప్రకాశ్ రెడ్డి, సంఘ నాయకులు ఇర్మియ, మాజీ సర్పంచ్ అనిల్ కుమార్ పెద్దపల్లి కార్యదర్శి కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

# మార్కెట్ ను సందర్శించిన డీఎస్పీ తిరుపతి రావు...





కేసముద్రం,నవంబర్ 28, మేజర్ న్యూస్ (సూర్య): మహబూబాబాద్ డీఎస్పీ తిరుపతిరావు గురువారంకేసముద్రం వ్యవసాయ మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి తో కలిసి మార్కెట్ యార్డును సందర్శించారు.మార్కెట్ కు వ్యవసాయ ఉత్పత్తులు గణనీయంగా వస్తున్నం దున మార్కెట్ నిర్వహణ సజావుగా సాగేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు.మార్కెట్ లో శాంతి భద్రతల నిర్వహణ పట్ల స్థానిక పోలీసులు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ ప్రత్యేక శ్రేణి కార్యదర్శి అమర లింగేశ్వరరావు, మహబూబాబాద్ రూరల్ సిఐ సర్వయ్య, ఎస్ఐ మురళీధర్ రాజ్.మార్కెట్ డైరెక్టర్ చిదురాల వసంతరావు,ధన్నసరి సొసైటీ వైస్ చైర్మన్ అల్లం నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు







వర్ధన్నపేట నవంబర్28(మేజర్ న్యూస్ సూర్య)వర్ధన్నపేట శాసనసభ్యులు కేఆర్ నాగరాజు ఆదేశాల మేరకు వర్ధన్నపేట మండలంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అబ్బిడి రాజిరెడ్డి, మరియు వర్ధన్నపేట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఎద్దు సత్యనారాయణ, జిల్లా నాయకులు పోశాల వెంకన్న గౌడ్, యువజన కాంగ్రెస్ మండల నాయకులు కుల్ల యాకాంతం, ఆధ్వర్యంలో సీఎం సహాయ నిధి క్రింద సీఎంఆర్ఎఫ్ చెక్కులను మండలంలోని ఇల్లంద, కత్రియాల, చెన్నారం, నల్లబెల్లి, రాందాన్ తండా, ల్యాబర్తి, దమ్మన్నపేట, రామవరం, అంబేద్కర్ నగర్, గ్రామాలలో లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ చేయడం జరిగినది. ఈ సందర్భంగా వర్ధన్నపేట కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎద్దు సత్యనారాయణ మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం బడుగు, బలహీన వర్గాల సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తుందని అన్నారు. ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా రాష్ట్రవ్యాప్తంగా ఎందరో నిరుపేదల ప్రాణాలు నిలబడుతున్నాయన్నారు, ఆరోగ్యశ్రీలో వర్తించని వ్యాధులకు, ప్రాణాపాయ స్థితిలో ఉన్న నిరుపేదలకు వైద్యానికి అయ్యే ఖర్చులను బాధితులకు రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఆర్థిక సహాయం అందజేస్తుందని వర్ధన్నపేట మండల అధ్యక్షులు ఎద్దు సత్యనారాయణ అన్నారు. అనంతరం బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, అబ్బిడి రాజిరెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వం కంటే వర్ధన్నపేట శాసనసభ్యులు కేఆర్ నాగరాజు చాలా మెరుగైన పాలన అందిస్తూ సీఎం సహాయ నిధికి అప్లై చేసుకున్న కొద్ది కాలంలోనే ఆపద్బాంధవుడు లాగా సీఎం రేవంత్ రెడ్డి ద్వారా అతి త్వరలో చెప్పులు ఇవ్వడం జరుగుతుందని, ఈనాటి కాంగ్రెస్ ప్రభుత్వానికి సీఎం రేవంత్ రెడ్డికి స్థానిక ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు కి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు పోశాల వెంకన్న గౌడ్, మరియు యువజన కాంగ్రెస్ మండల నాయకులు కుల్ల యాకాంతం మరియు గ్రామ పార్టీ అధ్యక్షులు, ఉపాధ్యక్షులు ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, మహిళా కాంగ్రెస్ నాయకులు, అనుబంధ సంఘ నాయకులు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# బాలికలు అన్ని రంగాల్లో రాణించాలి

## సేవే మార్గం -సేవే లక్ష్యం

## టీచర్స్ లయన్స్ క్లబ్ అధ్యక్షులు చింతల సురేష్



తొర్రూరు నవంబర్ 28 మేజర్ న్యూస్ (సూర్య)కస్తూరిబా గాంధీ విద్యాలయానికి కుర్చీలు అందించిన టీచర్స్ క్లబ్ అధ్యక్షులు చింతల సురేష్ మహిళల పై హింస నిర్మూలన అంతర్జాతీయ దినోత్సవం సందర్భంగా స్థానిక కస్తూరిబా గాంధీ విద్యాలయంలో (కేజీబీవీలో ) బాలికల విద్య – మహిళలపై హింస అనే అంశంపై అవగాహన సమావేశం టీచర్స్ క్లబ్ అధ్యక్షుడు చింతల సురేష్ అధ్యక్షతన ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా చింతల సురేష్ గారు మాట్లాడుతూ బాలికలు అన్ని రంగాల్లో రాణించాలని, బాలికలు స్వేచ్ఛయుత వాతావరణంలో విద్య అభ్యసించాలన్నారు. అదే విధంగా స్త్రీలు హింసకు వివక్షకు గురవుతున్న సందర్భంలో హింసకు తావులేని స్వేచ్ఛాయిత సమాజాన్ని నిర్మించడంలో బాలికలు రాబోయే కాలంలో కీలకపాత్ర వహించాలని అన్నారులి. ఈ కార్యక్రమంలో టీచర్స్ క్లబ్ సేవే మార్గం- సేవే లక్ష్యంగాలి పనిచేస్తుందని దానిలో భాగంగా కస్తూరిబా గాంధీ విద్యాలయానికి అవసరమైన కుర్చీలను ఈరోజు అందించడం జరిగిందన్నారు.

ఈ కార్యక్రమంలో టీచర్స్ క్లబ్ చార్టర్ అధ్యక్షులు ఉపేందర్ రెడ్డి ప్రధాన కార్యదర్శి వెలిదే సురేష్,కోశాధికారి ఎద్దు వెంకన్న, పూర్వ అధ్యక్షులు డయాబెటిక్ క్యాంప్ చైర్మన్ రాయిపెల్లి యాకయ్య, క్లబ్ ప్రతినిధులు ఇల్లందుల శ్రీనివాస్ బాతుక బుచ్చిరామయ్య కొలుపుల శ్రీనివాస్ మరియు పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయురాలు మనెమ్మ, సబిత, నాగలక్ష్మి మరియు ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారులి

# కల్వాల మోడల్ స్కూల్ లో ముక్కిన బియ్యం







## మోడల్ స్కూల్ ని సందర్శించిన మార్కెట్ ఛైర్మెన్ గంట సంజీవరెడ్డి

## ముక్కిన బియ్యం నిల్వలపై మార్కెట్ ఛైర్మన్ ఆగ్రహం,వార్డెన్ తీరు పై విద్యార్థుల ఆవేదన

కేసముద్రం,నవంబర్ 28, మేజర్ న్యూస్ (సూర్య):కేసముద్రం మండలం కల్వాల గ్రామం లోని టీఎస్ మోడల్ స్కూల్ ను కేసముద్రం వ్యవసాయ మార్కెట్ ఛైర్మెన్ గంట సంజీవరెడ్డి గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి హాస్టల్ లో ముక్కిన 4 బస్తాల బియ్యం నిల్వను చూసి పాఠశాల నిర్వాహకులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. సీఎం రేవంత్ రెడ్డి సారధ్యంలోని రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలోని విద్యార్థుల పట్ల మక్కువ చూపుతుంటే ఇక్కడ మీరు పిల్లలకు ముక్కిన బియ్యం అందిస్తారా అని ఆగ్రహం వ్యక్తం చేశారు.పిల్లలకు శుచికరమైన సన్నని బియ్యం అందించాలని అన్నారు. హాస్టల్ వార్డెన్ పిల్లలకు రెండు నెలలకు ఒక సారి చికెన్ పెట్టడం, నాలుగు నెలలకు ఒకసారే బియ్యం వగైరా సామాను తెస్తున్నారని విద్యార్థులు తమ గోడును మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డికి వెల్లడించారు.ఇక నుండి విద్యార్థుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే సహించే ప్రసక్తే లేదని మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి హాస్టల్ నిర్వాహకులను హెచ్చరించారు.



# పేద ప్రజల అభ్యున్నతే కొండా దంపతుల లక్ష్యం

## మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావు

వరంగల్ టౌన్, నవంబర్ 28, మేజర్ న్యూస్ సూర్య: పేద ప్రజల అభ్యున్నతే కొండా దంపతుల లక్ష్యమని మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావు అన్నారు. గురువారంవరంగల్ తూర్పు నియోజకవర్గం ఓ సిటీలోని కాంగ్రెస్ పార్టీ క్యాంప్ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావు ప్రజల నుంచి విజ్ఞప్తులను వినతులను స్వీకరిస్తు ప్రజల సమస్యలను సావధానంగా వింటూ సంబంధిత శాఖల అధికారులతో అప్పటికప్పుడే ఫోన్ లో మాట్లాడి సమస్యలను పరిష్కరించారు. దీర్ఘకాలంగా వేచి చూస్తున్న తమ సమస్యలు పరిష్కారానికి నోచుకోవడంతో ప్రజల్లో హర్షాతిరేకాలు వ్యక్తమయ్యాయి. ప్రజలకు ఎల్లవేళలా కొండా దంపతులు అందుబాటులో ఉంటారని ఏ సమస్యలున్నా ప్రజలు ఎలాంటి పైరవీలు చేయకుండా నిరభ్యంతరంగా తనను సంప్రదించ వచ్చునని





తెలిపారు. కార్యకర్తలకు నాయకులకు ఏ ఆపద వచ్చిన కొండా దంపతులు కంటికి రెప్పలా కాపాడుకుంటామని ఈ సందర్భంగా కొండా మురళీధర్ రావు ప్రజలకు మరోసారి స్పష్టం చేశారు. క్యాంపు కార్యాలయంలో ప్రజలు వివిధ ప్రాంతాల నుంచి క్యాంపు కార్యాలయానికి తమ సమస్యలను విన్నవించుకోవడానికి వస్తున్న సందర్భంలో వారికి ఎలాంటి ఇబ్బంది కలగకుండ మధ్యాహ్నం భోజన కార్యక్రమాన్ని కొండా మురళీధర్ రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావు మాట్లాడుతూ ప్రజాసమస్యలు తెలుసుకొని అక్కడికక్కడ పరిష్కారం చూపడమే ప్రజా ప్రభుత్వ పాలనకు నిదర్శనం అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి కొండా సురేఖ నాయకత్వంలో వరంగల్ తూర్పు నియోజకవర్గం మరింత అభివృద్ధి పథంలో నడిచే విధంగా తీర్చిదిద్దుతామని ఈ సందర్భంగా తెలిపారు.

# కుడా చైర్మన్ కు కృతజ్ఞతలు తెలిపిన వడ్డెపల్లి రైతులు



### గత 10 సంవత్సరాల నిరీక్షణ ఫలించినందుకు ఇనగాలకు కృతజ్ఞతలు తెలిపిన రైతులు

### గ్రీన్ జోన్ లో ఉన్న భూములను రెసిడెన్షియల్ జోన్ గా మార్చినందుకు కుడా చైర్మన్ ఇనగాలను ఘనంగా సన్మానించిన రైతులు

హనమకొండ , నవంబర్ 28, మేజర్ న్యూస్ సూర్య: గత 10 సంవత్సరాల నిరీక్షణ కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి ద్వారా ఫలించినందుకు హర్షం వ్యక్తం చేస్తూ గురువారం కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి వడ్డెపల్లి రైతులు శాలువలతో ఘనంగా సన్మానించారు. 60వ డివజన్ వడ్డేపల్లి రైతులకు చెందిన గ్రీన్ జోన్ లో ఉన్నటువంటి 100 ఎకరాల భూమిని రెసిడెన్షియల్ జోన్ గా చేయాలని 3 నెలల క్రితం వరంగల్ కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి ని కలిసి విన్నమించుకున్నారు. వారి సమస్య ను ఇనగాల పరిష్కరించి రెసిడెన్షియల్ జోన్ గా మార్చిన సందర్భంగా రైతులు కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డిని వారి స్వగృహంలో మర్యాద పూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా వారు కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రాంరెడ్డికి, ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, ఇంచార్జ్ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఎండి కడియం కావ్య కు



కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఇనగాల వెంకట్రాంరెడ్డి మాట్లాడుతూ ఎటువంటి సమస్యలు ఉన్న మీకు అండగా ఉంటానని హామి ఇచ్చారు. కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు పున్నం చందర్, కటకం కిషన్, అశోక్, యాదగిరి, రవీందర్ రెడ్డి, సదాశివ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## పిఎం విశ్వకర్మ పథకంలో .. దరఖాస్తు చేసుకునేందుకు అర్బన్ వాసులకు అవకాశం ఇవ్వాలి

**బిజేపి జిల్లా ప్రధాన కార్యదర్శి, 21వ వార్డు కౌన్సిలర్ ఆర్ పి జయంత్ లాల్**

**కలెక్టర్ కు మెమోరాండం అందచేసిన ఆర్ పి జయంత్ లాల్**



పరకాల, జనవరి 28, సూర్య న్యూస్: పిఎం విశ్వ కర్మ పథకం లో భాగంగా సిఎస్ సి సెంటర్ లో దరఖాస్తు చేసుకునేందుకు అర్బన్ వాసులకు అవకాశం కల్పించాలని బిజేపి జిల్లా ప్రధాన కార్యదర్శి , 21 వ వార్డు కౌన్సిలర్ ఆర్ పి జయంత్ లాల్ అన్నారు. గురువారం జిల్లా కలెక్టర్ పి. ప్రావిణ్యకు మెమోరాండం అందచేశారు. ఈ సందర్భంగా ఆర్ పి జయంత్ లాల్ మాట్లాడుతూ కుల వృత్తులు పేద వెనుకబడిన తరగతుల ప్రజల ఆర్థిక అభివృద్ధి సాధించేందుకు కేంద్ర ప్రభుత్వం పిఎం విశ్వకర్మ అనే పథకాన్ని ప్రవేశ పెట్టిందని తెలిపారు. ఈ పథకానికి అర్హత సాధించేందుకు గాను సిఎస్సి మీ సేవ అన్ లైన్ సెంటర్ ద్వారా దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుం దని చెప్పారు. సిఎస్ సి మీ సేవ సెంటర్ దరఖాస్తు అన్ లైన్ ప్రక్రియ లో భాగంగా జిల్లాలోని అర్బన్ ప్రాంతమైన పరకాల, హనుమకొండ పట్టణాలకు అప్షన్ కనిపించడం లేదని తెలిపారు. అందువలన పరకాల, హనుమకొండ పట్టణాలకు చెందిన కులవృత్తులు పేద వెనుకబడిన తరగతుల ప్రజలకు పిఎం విశ్వకర్మ పథకాన్ని దరఖాస్తు చేసుకునేందుకు అవకాశం లేకుండా పోయిందని చెప్పారు. దీని వలన ఆయా పట్టణాలకు చెందిన ప్రజలు పిఎం విశ్వకర్మ పథకానికి దరఖాస్తు చేసుకోలేకపోతున్నారని పేర్కొన్నారు. పట్టణ ప్రాంతాల ప్రజలు లబ్ది చేకూరే విధంగా సిఎస్సి అన్ లైన్ ప్రక్రియలో మార్పులు చేపట్టి జిల్లాలోని పట్టణ ప్రాంతాలకు చెందిన పేద ప్రజలకు విశ్వ కర్మ పథకాన్ని దరఖాస్తు చేసుకునేందుకు అవకాశం కల్పించాలని కలెక్టర్ ను కోరారు.

## విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

**అడిషనల్ కలెక్టర్ రోహిత్ సింగ్**



స్టేషన్ ఘనపూర్, నవంబర్ 28,మేజర్ న్యూస్(సూర్య): విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్ అన్నారు. జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్ డివిజన్ కేంద్రంలోని సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాల,కళాశాలను అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్ గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా హాస్టల్ లోని భోజన వసతులను ఆయన పరిశీలించారు.విద్యార్థులపట్ల ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ కలిగి ఉండాలని తెలిపారు.కళాశాలలోని విద్యార్థులకు అందిస్తున్న భోజన వసతుల గురుంచి ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ఆర్డీవో డిఎస్ వెంకన్న, తహశీల్దారు వెంకటేశ్వర్లు,ప్రిన్సిపల్ కృతమూర్తి,పీఈడి శ్రీనివాస్,కేర్ టేకర్ కవిత,అసిస్టెంట్ కేర్ టేకర్ రాజు,పీఈటి లక్ష్మణ్,సూపరిండెంట్ శంకరమ్మ, అధ్యాపక బృందం తదితరులు పాల్గొన్నారు.